


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, బుధవారం 09-03-2022 | VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 143 పేజీలు : 08 వెల : 1 రూపాయి

### అతివలతోనే సమాజంలో మార్పు..

## నారీశక్తికి వందనం

**మహిళా దినోత్సవం వేళ.. శుభాకాంక్షల వెల్లువ**



న్యూఢిల్లీ : నారీమణులు, మహిళా శక్తి, మగువలు మహారాణులు.. ఇలా చెప్పుకొంటూ పోతే మహిళల శక్తి సామర్థ్యాలను వర్ణించడానికి పదాలు అనేకం. అవి మహిళా దినోత్సవం రోజున మహిళలను ఆకాశానికెత్తే అలంకారాలు మాత్రమేనా.. కానేకాదు.. పుట్టుక మొదలుకొని అడుగడుగునా ఎదురవుతోన్న సవాళ్లను సహనంతో దాటుకుంటూ.. విజయం వైపు పయనిస్తోన్న క్రమంలో వచ్చి చేరిన ఆభరణాలవి. ఈ నారీ శక్తిని ప్రపంచం గుర్తించింది కాబట్టే.. అతివల కోసం ఓ రోజును తరువాయి 2లో..



# మహిళలంతా ప్రజాప్రతినిధులే

- మహిళలకు 51శాతం పదవులిచ్చిన ఏకైక రాష్ట్రం 'ఏపీ'
- ప్రతి మహిళలో ఆత్మవిశ్వాసం కనిపిస్తోంది
- అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సీఎం జగన్




విజయవాడ : మహిళలకు 51శాతం పదవులిచ్చిన ఏకైక రాష్ట్రం ఏపీనే అని సీఎం జగన్ అన్నారు. దేశంలోనే ఇంతమంది మహిళా ప్రజాప్రతినిధులు మరెక్కడా లేరని తెలిపారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆయన అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడారు. సభలో స్టేజి మీద, స్టేడియం నిండా, తన చుట్టూ ఉన్న మహిళలంతా ప్రజాప్రతినిధులే అని చెప్పారు. రెండున్నరేళ్లుగా అధికారాన్ని అక్కచెల్లెమ్మల కోసమే వినియోగించామని సీఎం చెప్పారు. రాజకీయ సాధికారత కోసం ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు జగన్ వివరించారు.

కాపు నేస్తం ద్వారా ఇప్పటివరకు రూ.982 కోట్లు సాయం చేశామని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. 34 నెలల కాలంలో మహిళల చేతికి రూ.లక్షా 18 వేల కోట్లు అందించామని చెప్పారు. దేశంలోనే తొలిసారిగా వైఎస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా సాయం అందిస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామ సచివాలయంలో మహిళా పోలీస్ నియామకం విప్లవాత్మక మార్పు అని అన్నారు. డిప్యూటీ సీఎం, హోం మంత్రి పదవులు కూడా మహిళలకే ఇచ్చామని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో 51 శాతం మహిళలే పనిచేస్తున్నారని సీఎం తెలిపారు. 31 లక్షల ఇళ్ల పట్టాలు ఇచ్చిన ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదని సీఎం వైఎస్ జగన్ అన్నారు. విద్యా దీవెన, వసతి దీవెన కల్పించిన ప్రభుత్వం దేశంలోనే ఎక్కడా లేదని తెలిపారు. విద్యా దీవెన ద్వారా రూ.6,260 కోట్లు నేరుగా అందించామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.1800 కోట్లు కూడా చెల్లించామని తెలిపారు. ఇలాంటి పథకాలు గత ప్రభుత్వం ఏనాడు అమలు చేయలేదని అన్నారు. సంపూర్ణ పోషణ పథకం ద్వారా 34.16లక్షల మంది మహిళలకు మేలు చేకూరుతోందని తెలిపారు.

సంపూర్ణ పోషణ పథకానికి రూ.2వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని సీఎం తెలిపారు. మహిళల రక్షణ కోసం దిశ చట్టం, దిశ యాప్, దిశ పీఎస్‌లు తరువాయి 2లో..

# సంగం బ్యారేజీకి గౌతమ్ రెడ్డి పేరు

## : సీఎం జగన్





అమరావతి(విజయభాను న్యూస్) : గౌతమ్‌రెడ్డి లేని లోటు పూడ్చలేనిదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. గౌతమ్‌రెడ్డి మృతి తనకు, పార్టీకి, రాష్ట్రానికి తీరని లోటు అని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా రెండోరోజు గౌతమ్‌రెడ్డి మృతిపై ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. సభ్యులు ప్రసంగించిన అనంతరం సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. గౌతమ్‌రెడ్డి తనకు చిన్నప్పట్నుంచి మంచి స్నేహితుడని గుర్తు చేసుకున్నారు.

మంచి స్నేహితుడ్ని కోల్పోవడం బాధాకరమని అన్నారు. గౌతమ్‌రెడ్డి అకాల మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని అన్నారు. చాలా సందర్భాల్లో గౌతమ్‌రెడ్డి తనకు అండగా నిలబడ్డారని సీఎం జగన్ గుర్తుచేశారు. ఆయన బాధ్యతలను సమర్ధవంతంగా తరువాయి 2లో..



*అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మరియు మహిళ కమిషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ కె.జై శ్రీరెడ్డి ,వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి, కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి.*




# చీప్ పబ్లిసిటీ కోసం టీడీపీ చీప్ ట్రిక్స్

- రాష్ట్రంపై పగబట్టిన చంద్రబాబు
- సంక్షేమం, అభివృద్ధిని అడ్డుకునేందుకు కుయుక్తులు
- మహిళా సాధికారత చేతలలో చూపించిన సిఎం జగన్
- సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలుతో తిరుగులేని శక్తిగా వైఎస్ఆర్ సిపి
- సంగం బ్యారేజీకి గౌతంరెడ్డి పేరు
- పేద, మధ్యతరగతి ప్రజలకు రక్షగా ఆరోగ్యశ్రీ
- ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : చంద్రబాబు పార్టీని ప్రజలు ఓడించారన్న కోపంతో ఆ పార్టీనేతలు ఇప్పటికీ రగిలి పోతున్నారని, అందుకే అసెంబ్లీలో ప్రజాసమస్యలపై చర్చించడానికి కూడా ఆశక్తి చూపడం లేదని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ట్విట్టర్ ఇతర సామాజిక మాధ్యమాల వేదికగా పలు అంశాలు వెల్లడించారు. చీప్ తరువాయి 2లో..

# జిల్లా అభివృద్ధిలో ముందంజలో ఉండాలి

*-జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున*

*-గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి*



(విజయభాను న్యూస్) : జిల్లా అభివృద్ధిలో ముందంజలో ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లిఖార్జున అధికారులను ఆదేశించారు. విశాఖపట్నం డివిజన్ స్థాయి అధికారులతో అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ కార్యాలయంలో ఆయన మంగళవారం నిర్వహించిన సమావేశంలో క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయం స్పందనలో వచ్చే సమస్యలను వీలైనంత వేగంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టేలా సిబ్బందిని తీర్చిదిద్దాలని ఎంపిడిఓ లను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. సచివాలయాల సిబ్బంది తరువాయి 7లో..

## మహిళలకు అన్నింటా ప్రాధాన్యత నిచ్చింది వైకాపా ప్రభుత్వమే

- ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు
- గాజువాక మహిళ నాయకురాలు మాజీ కార్పొరేటర్ తిప్పల ఏమిలి జ్వాల



గాజువాక : (విజయభాను న్యూస్): వైసీపీ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజకీయ రంగంలో మహిళల్ని ఉన్నత స్థానంలో నిలబెట్టారని మాజీ కార్పొరేటర్, గాజువాక వైకాపా మహిళా నాయకురాలు తిప్పల ఏమిలిజ్వాలా అన్నారు. మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏమిలిజ్వాలా ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. సమాజంలో అన్నింటిలో సమాన హక్కులు పొందుతూ ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అన్ని రంగాలలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు పొందుతూ మహిళలేగా అనే స్థాయి నుంచి మహిళలు మహారాణులు అనే స్థాయిలో అభివృద్ధి చెందుతూ గృహిణి నుంచి దేశ స్థితిగతులను శాసించే స్థాయిలో ఎదుగుతూ, ప్రతి ఇంటికి వెలుగు మహిళ అనే స్థాయి నుంచి దేశానికి వెలిగే మహిళ అనే స్థాయిలో వృద్ధి చెందుతూ అన్నింట ముందుకు సాగుతున్న గాజువాక నియోజకవర్గ మహిళ ప్రజా ప్రతినిధులు అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. విశిష్ట సేవలు అందించిన కొందరు మహిళలను సన్మానించారు. నియోజకవర్గ పరిధిలో మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఈగలపాటి యువశ్రీ, నిర్మలా రెడ్డి, కల్పన, అనిత కుమారి, మీరా , ఉమా కొండ పల్లి లక్ష్మి, పద్మ,, మారుడిపూడి ఉమా , రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి మారుడిపూడి పరదేసి, దర్మాల శ్రీనివాస్ రెడ్డి, పిట్టా రెడ్డి, రాజా, నందిక తాతారావు, గొందేసి రాము, వెంకీ, చక్రి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సాధికారతకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి



ములగాడ : (విజయభాను న్యూస్) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం కోరోమండెల్ ఇంటర్నేషనల్ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జీవీఎంసీ 58 వ వార్డ్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, టౌన్ ప్లానింగ్ చైర్మన్ గులిగిందాల లావణ్య పాల్గొని మహిళలు విద్య, ఉద్యోగ, రాజకీయ, సంస్కృతి రంగాలలో రాణించాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి మహిళలకు ఇస్తున్న ప్రాధాన్యత భారత దేశంలో ఏ రాష్ట్ర ముఖ్య మంత్రి ఇవ్వటం లేదని, 50 శాతం రిజర్వేషన్ మహిళలకు అమలు జరుపుచున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రమే అని తెలియ చేశారు. గ్రామంలో అభివృద్ధి పనులకు సహకరిస్తున్న కోరోమండెల్ యజమాన్యం వారికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డ్ అధ్యక్షులు గులిగిందాల కృష్ణ, సి ఎస్ ఆర్ నుండి సైమోన్, శ్రీకాంత్, శర్మ గారు, వేణుగోపాల్ రెడ్డి, పెద్దాడ రమణ, శ్రీనివాస్ రాజు, ఎదురు రాజు, జగన్నాధం, కోట కృష్ణ, కీర్తి, కారడ రాము, అడ్మిన్ బేగం, లోవరాజు, జగదీశ్, లావణ్య, రవికిరణ్, కరుణాకర్ పెద్ద ఎత్తున మహిళలు పాల్గున్నారు.

## దేశాభివృద్ధి మహిళాభివృద్ధి పై ఆధారపడి ఉండి




గాజువాక : దేశ అభివృద్ధి దేశం లో ఉన్న మహిళలపై ఆధార పడి ఉందని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారిని ఇ పి యస్. భాగ్యలక్ష్మి అన్నారు . అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆమె వివిధ కళాశాలల లోని అధ్యాపకులను , విద్యార్థినులని ఉద్దేశించి మాట్లాడుతూ - పుట్టుక నుండి చనిపోయే వరకు మహిళలు వివక్షతను ఎదుర్కొంటున్నారని, అందుకు కారణం మహిళలు విద్యావంతులు , వ్యవస్థీకృతులు కాకపోవడమేనని, దేశ వ్యాప్తంగా మహిళ ఉద్యమాలు బలంగా ఉండడ మే నని అన్నారు . మహిళల జీవితాల్లో వెలుగులు నింపడానికి అందరు కృషి చెయ్యాలని, మహిళ విధానాలను , చట్టాలను పటిష్టంగా అమలు చెయ్యాలని అన్నారు. విద్యార్థినులను నాయకులుగా చేస్తున్న జాతీయ సేవా పథకంలో విద్యార్థిని లంతో వలంటీర్లుగా చేరాలని పిలుపునిచ్చారు. మహిళ సాధికారత జాతీయ సేవా పథక లక్ష్యాలలో ఒకటని గుర్తు చేశారు. అంతకుముందు ప్రగతిశీల మహిళా సంఘం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశంలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి తో బాటు హైమ, అనసూయదేవిలు పాల్గొన్నారు.

## లేడీ టీచర్స్ అసోసియేషన్ ప్రారంభం



ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : లేడీ టీచర్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రవిశ్వకళా పరిషత్ కార్యాల యాన్ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఏయూ ఫేకల్టీక్లబ్‌లో మెదటి అంతస్థులో దీనికి సంబంధించిన కార్యాలయాన్ని ప్రారంభించారు. అసోసియేషన్ అద్యక్షురాలు ఆచార్య టి.శోభశ్రీ, కార్యదర్శి డాక్టర్ ఏ.కె.ఎం, పవార్‌లను అభినందించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ పలువురు ఆచార్యులు పాల్గొన్నారు.

### సంగివలస అనిల్ నీరు కొండ ఆస్పత్రిలో రక్తదాన శిబిరం

భీమునిపట్నం: 51 జాతీయ భద్రతా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక అనిల్ నీరు కొండ ఆస్పత్రిలో సి పి ఎఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మొక్కం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమంలో 18 మంది అనిట్స్ ఉద్యోగులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

## కొండవాలు ప్రాంత ప్రజలకు త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడండి

### - జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : కొండవాలు ప్రాంత ప్రజలకు త్రాగు నీటికి ఎటువంటి ఇబ్బంది రానివ్వకుండా చూడాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ ఇంజినీరింగు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 5వ జోన్‌లో 46వ వార్డు పరిధిలోని సంజీవయ్య కోలనీ, కస్తూరీ నగర్, మధుసూదన్ నగర్, శాంతి నగర్, సూర్యబాబు నగర్ తదితర ప్రాంతాలలో డిప్యుటీ మేయర్ కట్టమూరి సతీష్ తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కొండవాలు ప్రాంతంలో నివసించే ప్రజలకు వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగు నీటికి ఆటంకం కలగకుండా చూడాలని, 24X7 త్రాగు నీటి పైపు లైన్ల కొరకు తీసిన గొయ్యిలను వెంటనే పూడ్చాలని, కాలువలను సరిగా శుభ్రం చేయడంలేదని, కాలువలో పేరుకు పోయిన వర్ధాలను వెంటనే తొలగించాలని, కాలువలపై ఆక్రమణలు తొలగించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీలో పాల్గొని, బాధ్యతగా పారిశుధ్యపు విధులు నిర్వహిస్తున్న ఇద్దరు సీనియర్ పారిశుధ్య కార్మికులను సన్మానించారు. ప్రతి ఒక్క పారిశుధ్య కార్మికులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తగా పని చేయాలని, స్వచ్ఛ సర్వేక్షణ్-2022లో మంచి ర్యాంకు సాధించాలంటే పారిశుధ్య కార్మికులు, ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. వార్డులో తడి-పొడి చెత్తను వేరు వేరుగా సేకరించాలని, తడి చెత్తను సేంద్రాయ ఎరువుగా తయారు చెసి, పెరటి మొక్కలకు ఉపయోగించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని, యూజర్ చార్జీలు వసూలు చాలా మందకొడిగా జరుగుతున్నాయని, వాటి వసూలును వేగవంతం చేసి వసూళ్ళశాతాన్ని పెంచాలన్నారు. 46వ వార్డు సమస్యలను డిప్యుటీ మేయర్ తెలిపారని, వాటిలో ముఖ్యంగా రోడ్లు, కాలువలు మరమత్తులు చేపట్టమన్నారని, సూర్యబాబు నగర్ లో గెడ్డను ఆధునీకరించి, శిధిలమైన కమ్యునిటీ హాలు స్థానంలో నూతనంగా కమ్యునిటీ హాలు ను నిర్మించాలని, వీధి లైట్లు ఏర్పాటు, కస్తూరి నగర్ మందిరం వద్ద గెడ్డకు రక్షణ గోడ నిర్మాణం, చుట్టు ప్రక్కల 6 వార్డుల ప్రజలు, పిల్లలు పోర్టు స్టేడియంనకు ప్రతి రోజు ఉదయం, సాయంకాలం వాకింగు చేయుటకు వస్తారని, స్టేడియంలో కనీస సదుపాయాలు లేవని, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, త్రాగు నీరు, విద్యుత్ ఏర్పాటు మొదలైనవి దృష్టికి తీసుకువచ్చారని పోర్టు స్టేడియంలో వాకింగ్ ట్రాక్, ప్రహరి మరమ్మత్తులను, పెయింటింగ్ పనులకు అంచనాలు తాయారు చేయాలని ఇంజినీరింగు అధికారులను ఆదేశించారు. మిగిలిన సమస్యలను వార్డు అభివృద్ధి పథకంలో చేర్చి అంచలంచెలుగా అభివృద్ధి చేస్తామని కమిషనర్ తెలిపారు.

ఈ పర్యటనలో సిఎంఒహెచ్ డాక్టర్ కెఎస్ఎల్ జి శాస్త్రి, జోన్-5 కమిషనర్ ఎం. మల్లయ్య నాయుడు, కార్య నిర్వాహక ఇంజినీరు శ్రీనివాస రావు, ఎఎంఒహెచ్ డాక్టర్ రాజేష్, టిపిఎస్ విజయ కుమార్, డిఇఇ, ఎఇ, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## మహిళలంతా ప్రజాప్రతినిధులే



తీసుకొచ్చామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా దిశ యాప్ రూపొందించామని పేర్కొన్నారు. కోటి 13 లక్షల మంది మహిళలు దిశ యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపారు. అన్ని జిల్లాల్లో దిశ ఫోరెన్సిక్ ల్యాబ్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. రెండున్నర ఏళ్లుగా అధికారాన్ని మహిళల కోసం వినియోగించామని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. వైఎస్సార్ ఆసరా వడ్డీ పథకం దేశంలో ఎక్కడా లేదని అన్నారు. వాలంటీర్లుగా 53 శాతం మహిళలే ఉన్నారని తెలిపారు. అమ్మఒడి పథకం ద్వారా ఇప్పటివరకు రూ.13వేల కోట్లు ఇచ్చామని తెలిపారు. క్రమం తప్పకుండా సున్నా వడ్డీ చెల్లిస్తున్న ప్రభుత్వం ఎక్కడా లేదని అన్నారు. వైఎస్సార్ సున్నా వడ్డీ కింద రూ.2,354కోట్లు నేరుగా జమ చేశామని పేర్కొన్నారు. వైఎస్సార్ చేయూత ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు రూ. 9,180 కోట్లు సాయం అందించామని తెలిపారు. ప్రతి నెల ఒకటో తేదీన చేతిలో పెన్షన్ పెడుతున్న ప్రభుత్వం ఎక్కడా లేదని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ.. మహిళా సాధికారత జగనన్న వల్లే సాధ్యమైందని తెలిపారు. మహిళలను సీఎం జగన్ అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నారని తెలిపారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో స్త్రీ శిశు సంక్షేమ మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభకు ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్న మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

### అతివలతోనే సమాజంలో మార్పు..

## నారీశక్తికి వందనం

కేటాయించి.. వేడుక చేస్తోంది.

**అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. మహిళలు అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలుస్తున్నారు. వారి ఆశయాల సాధనకు, వారికి భద్రత కల్పించేందుకు మనం కట్టుబడి ఉందాం...**

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

**మహిళలు ఏ రూపంలో వివక్షకు గురికాకుండా పరిరక్షించి, లింగ తటస్థ కలిగిన ప్రపంచాన్ని నిర్మించేందుకు కృషి చేద్దాం. వారి భద్రతకు భరోసా ఇవ్వడం ద్వారా, సమాన అవకాశాలు కల్పించడం ద్వారా, తగిన గౌరవం ఇవ్వడం ద్వారా మహిళా సాధికారతకు సంకల్పిద్దాం...**

ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

కుమారుడు పుట్టినప్పుడు వేడుక చేసుకోవడానికి, కుమార్తె జన్మించినందుకు శోకించడానికి గల కారణాలు నాకు కనిపించలేదు. ఇద్దరు దేవుడిచ్చిన వరాలు అంటూ మహాత్మా గాంధీ చెప్పిన సూక్తిని షేర్ చేసి, ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ మహిళా దినోత్సవం రోజున నారీ శక్తికి వందనం. పలు రంగాల్లో వారు సాధించిన విజయాలకు అభినందనలు. వారికి తగిన గౌరవం, అవకాశాలను కల్పించే పథకాల ద్వారా భారత ప్రభుత్వం మహిళ సాధికారతపై ముందుకెళ్తుంది...

ప్రధాని నరేంద్రమోదీ

సమాజాన్ని తీర్చిదిద్దడంలో విశేష కృషి చేసిన మహిళలందరికీ వందనాలు...

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

మహిళలు తమ శక్తి, అంకిత భావం, జ్ఞానంతో ఈ సమాజంలో మార్పుతేగల సామర్థ్యాన్ని కలిగి ఉంటారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు...

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

## చీప్ పబ్లిసిటీ కోసం టీడీపీ చీప్ ట్రిక్స్

పబ్లిసిటీ కోసం గవర్నర్ ను సైతం అగౌరవ పరిచేస్థాయికి దిగజారిపోయారని అన్నారు. సీనియర్లనేవారు రాజనీతిజ్ఞత కనబర్చాలని, సభకు ఆటంకం కల్గిస్తే సానుభూతిరాదని, ప్రజలు ఆసహ్యించుకుంటారని అన్నారు. అధికారం పోయినప్పటినుండి చంద్రబాబు రాష్ట్రంపై పగబట్టారని ప్రజాసంక్షేమం కోసం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని అడ్డుకోవడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారని, ఇంగ్లీష్ మీడియం వద్దని, పరీక్షలు పెట్టవద్దని, అమరావతిలో దళితులకు ఇళ్లస్థలాలు కేటాయిస్తే సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని గోలగోల చేసారని అన్నారు. అబివృద్ధి, సంక్షేమాన్ని అడ్డుకునే ప్రయత్నం చేసిన చంద్రబాబుకు రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ క్షమించరని అన్నారు. చంద్రబాబుకు మద్దత్తుగా అప్పడప్పుడు పువ్వాజీలు, రవ్వాజీలు హడావిడి చేసిపోతుంటారని వీళ్ళ ఆరుపులతో ఆయనకు మానసిన స్వాంతన లభిస్తుందేమోగానీ ప్రజలకు చేరువకాలేరని అన్నారు. ఈ సందర్శకులు జనాదరణన కల్గిన సిఎం జగన్ పై రాళ్లు రువ్వి పచ్చపార్టీ ప్రజలకు మరింత దూరమయ్యేలా చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అబివృద్ధి చెందేందుకు అనేక అవకాశాలు కల్పిస్తూ వారి అభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నారని అన్నారు. ప్రతి సంక్షేమ పథకాన్ని మహిళల చేతికే అందించి మహిళా సాధికారతను నిజమైన అర్థం చేతలలో చూపిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలతో వైఎస్ఆర్ సిపి తిరుగులేని శక్తిగా రూపొందిందని, రాష్ట్రంలో అమలు జరుగుతున్నన్ని పథకాలు దేశంలో మరే ఇతర రాష్ట్రంలో కూడా లేవని అన్నారు. ప్రజాసంక్షేమం, అభివృద్ధికోసం రాష్ట్ర ప్రబుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల వద్దకు తీసుకెళ్లి వారికి లబ్ది చేకూరేలా ప్రతి కార్యకర్త చూడాలని కోరారు. మంత్రి గౌతంరెడ్డి భౌతికంగా దూరమైనప్పటికీ ఆయన కన్న కళలు నెరవేరుస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారని, వెలిగొండ ప్రాజక్టు ద్వారా ఉదయగిరికి త్రాగునీటిని అందిస్తామని, సంగం బ్యారేజీ పనులు 6 వారాల్లో పూర్తిచేసి బ్యారేజీకి మేకపాటి గౌతంరెడ్డి పేరుపెడతామని ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించారని అన్నారు. రాష్ట్రంలో పేద, మద్యతరగతి వర్గాలకు ఆరోగ్యశ్రీ రక్షగా నలుస్తోందని అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యానికి గురైన ఆరోగ్యశ్రీ పథనాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విప్లవాత్మక మార్పులతో మరింత సమర్ధవంతగా అమలు చేస్తున్నారని అన్నారు. చికిత్సల సంఖ్య, ఆసుపత్రుల సంఖ్య రెట్టింపుచేసి ఇతర రాష్ట్రాల్లోనూ చికిత్స పొందేలా అవకాశం కల్పిస్తున్నారని అన్నారు. చికిత్సల సంఖ్య 1059 నుంచి 2445కి పెంచారని, చికిత్స అనంతరం విశ్రాంతి సమయంలోనూ ఆర్థికసాయం అందిస్తున్నారని గుర్తుచేసారు.

## సంగం బ్యారేజీకి గౌతమ్ రెడ్డి పేరు

నిర్వర్తించారని తెలిపారు. రాష్ట్రంలోకి కొత్త కంపెనీలు రావడంలో గౌతమ్‌రెడ్డి కీలక పాత్ర పోషించారని అన్నారు.

పారిశ్రామిక మంత్రిగా గౌతమ్‌రెడ్డి చాలా కృషి చేశారని తెలిపారు. గౌతమ్‌రెడ్డి లేకపోయినా ఆయన కన్న కలలు నెరవేరుస్తామని సీఎం జగన్ అన్నారు. వెలిగొండ ప్రాజెక్ట్ ద్వారా ఉదయగిరికి తాగునీటిని అందిస్తామని తెలిపారు. సంగం బ్యారేజీ పనులను 6 వారాల్లో పూర్తి చేస్తామని అన్నారు. సంగం బ్యారేజీకి మేకపాటి గౌతమ్‌రెడ్డి పేరు పెడతామని అసెంబ్లీలో సీఎం వైఎస్ జగన్ ప్రకటించారు.

# జుత్తాడ లో ఘనంగా షిరిడి సాయి ఆలయ 22వ వార్షికోత్సవం

చోడవరం (విజయభాను న్యూస్ న్యూస్) : మండలం లోని జుత్తాడ గ్రామంలో గల షిరిడి సాయి బాబా ఆలయ 22 వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వేకువజామునే కాగడ హారతి, ఊరేగింపు, నగర సంకీర్తన నిర్వహించి మూలవిరాట్టుకు పంచామృతాభిషేకం, అష్టోత్తర శతనామ పూజా కార్యక్రమం నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమం, సాయంత్రం సంధ్య హారతి, భజన, సేజ్ ఆరతి, పవళింపు సేవ భక్తిశ్రద్ధలతో భక్తులతో కలసి నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు దొడ్డి సన్యాసినాయుడు, గంగాభవాని దంపతుల ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, ప్రజలు, భక్తుల సహాయ సహకారాలతో నిర్వహించారు.



**జుత్తాడ లో షిరిడి సాయి బాబాకు పూజలు నిర్వహిస్తున్న దొడ్డి సన్యాసినాయుడు, గంగాభవాని దంపతులు తదితరులు**

# మహిళా పోలీస్ సిబ్బందికి మెడికవర్ ఆసుపత్రి వారిచే ప్రత్యేక సన్మాన కార్యక్రమం




అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం డివిజన్ లో గల ప్రతిభావంతులైన మహిళా పోలీసులకు నగరానికి చెందిన పోలీస్ బారాక్స్ నందు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ' బ్రేక్ ది బయాస్ "అను నేపథ్యముతో కొనసాగిన ఈ కార్యక్రమము మహిళల ఔన్నత్యము , మహిళల ప్రతిభలు, సమాజంలో స్త్రీకి ఉన్న ప్రత్యేకతలు మొదలగు విషయాల గురించి ఈ సదస్సు లో ప్రత్యేకముగా చర్చించారు. ఈ కార్యక్రమము " బేసిక్ లైఫ్ సపోర్ట్" అయిన సి.పి.అర్ తో మొదలయ్యి ,సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ గీతా వందన చే మహిళల ఆరోగ్యము మరియు జీవన శైలి మొదలగు విషయాల గురించి అవగాహనా కార్యక్రమము, వీటి అనంతరము విశాఖపట్నం జిల్లాకు సంబంధించిన పోలీస్ డిపార్ట్మెంట్లలో విభిన్న స్థాయిలో సమాజానికి సేవలందిస్తున్న 40 (నలభై) మంది మహిళా పోలీసులకు ప్రత్యేకం గౌర సత్కారాలను అందించారు.కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్ ప్రేమ్ కాజల్ గారు స్త్రీ కార్మికులకు నూతన ఉ త్సా హా న్ని కలిగించేలా,సమాజంలో స్త్రీ యొక్క బహుళ పాత్ర, మనుగడ, వికాసం తోపాటు ప్రోత్సాహం మరియు సమానత్వాన్ని చాటేలా పలు సందేశాత్మక విషయాలను మాట్లాడారు. ప్రస్తుత కాలంలో కుటుంబ పోషణ మరియు సంరక్షణలో స్త్రీ యొక్కపాత్ర ప్రత్యేకమైనదని , అలాగే అనునిత్యం వృత్తి రీత్యా ఒత్తిడికి లోనయ్యే స్త్రీలు ఎటువంటి జాగ్రత్తలు పాటించాలో తెలియచేస్తూ ఎన్నో స్త్రీకి సంబందిత సాధారణ మరియు అసాధారణ వ్యాధుల గురించి మెడికవర్ ఆసుపత్రి గైనకోలాజిస్ట్ డాక్టర్ గీతావందన గారు అందరికి తెలియజేశారు.

మహిళా దినోత్సవము సందర్భముగా ఈ నెల మొత్తము పోలీస్ శాఖకు చెందిన 21 సంవత్సరాల వయస్సుకు పై బడ్డ స్త్రీలకు విశాఖపట్నం, జగదాంబ జంక్షన్ నందు గల తమ మెడికవర్ ఉమన్ అండ్ చైల్డ్ హాస్పిటల్ లో ఉచితముగా 'ప్యాప్ స్మియర్' మరియు గైనకాలోజిస్ట్ కన్సల్టేషన్ ను కల్పిస్తామని, వీటిని ప్రతి పోలీస్ వారి కుటుంబ సభ్యులు వినియోగించుకోవాలని మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం కోరింది.కార్యక్రమములో ఏ.సి.పీ. (సీటీసీ) సుభద్రమ్మ, ఏ.సి.పీ. ( సి.ఏ.అర్ ) శ్రీ శాంతి కుమార్ , అర్.ఐ. ( అడ్మిన్) రవి కుమార్ , డాక్టర్ పద్మజ , డాక్టర్ చాణక్య , మెడికవర్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేను సైతం ఆధ్వర్యంలో విద్యార్థినిలకు పెన్నులు పంపిణీ



కొయ్యూరు (విజయ భాను న్యూస్) : నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివ ప్రసాద్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నేను సైతం చారిటబుల్ ట్రస్టు డైరెక్టర్ సురేష్ పట్నాయక్, ట్రస్ట్ సభ్యులు జగన్ ఆధ్వర్యంలో మంగళవారం కొయ్యూరు మండలం మూలపేట పంచాయతీ మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో చదువుతున్న 400 మంది విద్యార్థినిలకు పెన్నులను పంపిణీ చేశారు. అనంతరం డౌనూరు జి.యు.పి స్కూల్‌లో చదువుతున్న 50 మంది విద్యార్థినిలకు పెన్నులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ కొల శ్రీమన్నారాయణ, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్టీపిసిలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకులు



పరవాడ (విజయభాను న్యూస్): ప్రతి సంవత్సరం, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మార్చి 8న ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఉత్సాహంతో మన జీవితాలలో మరియు సాధారణంగా స్త్రీత్వంలో ఉన్న స్త్రీలను గౌరవించటానికి మరియు గౌరవించటానికి జరుపుకుంటారు. 2022 కోసం, అంతర్జాతీయ మహిళా దినోత్సవం థీమ్ 'బ్రేక్ ది బయాస్', ఇది ప్రపంచవ్యాప్తంగా లింగ సమానత్వాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఉంది. ఇంతకు ముందు, మహిళల ఏకైక ఉద్యోగం వారి కుటుంబాన్ని చూసుకోవాలని భావించబడింది. ఏది ఏమైనప్పటికీ, విషయాలు చాలా మారిపోయాయి మరియు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మహిళలు ఏదీ అసాధ్యం కాదని నిరూపించారు. మరియు వారు ప్రపంచంలో చూడాలనుకుంటున్న మార్పు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం కోసం ఈ సంవత్సరం థీమ్ "'బ్రేక్ ది బయాస్'. టీమ్ సింహాద్రి ఈ గొప్ప సందర్భంగా సమ్మద్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఉదయం 11.00 గంటలకు మహిళా ఉద్యోగులందరితో సంభాషించారు.

దివాకర్ కౌశిక్ సిజిఎమ్ , గోవిందరాజన్ , చౌక్సే, ఈ గొప్ప సందర్భంగా మహిళా ఉద్యోగులను గొప్పగా చెప్పుకున్నారు. మహిళా ఉద్యోగులు మరియు గృహిణుల కోసం అర్ ఎల్ ఐద్వారా టీమ్ బిల్డింగ్ ట్రైనింగ్ సెషన్ నిర్వహించబడింది.

# దామెర్ల చిత్రాలు పరిరక్షించాలి




గాజువాక : (విజయ భాను న్యూస్): తొలి తెలుగు చిత్రకారుడు గుర్తింపు పొందిన దామెర్ల రామారావు చిత్రాలను పరిరక్షించడానికి ప్రభుత్వం కృషి చేయాలని శ్రీహరి పురం జీవీఎంసీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వివియస్ నాగ భూషణం కోరారు. మంగళ వారం చిత్రకళా పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దామెర్ల రామారావు 125 వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పరిషత్ కార్యదర్శి సుంకర చలపతిరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయవాది జి కె వి రాజు దామెర్ల రామారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం దామెర్ల రామారావు చిత్రించిన చిత్రాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డి.శ్రీనివాస్, బి.సత్యానందరావు , తుంపాల తాతారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టీడీపీ అనుబంధ కమిటీలతోనే అధికారం సాధ్యం

## భీమిలి నియోజవర్గ టీడీపీ ఇన్చార్జ్ కోరాడ రాజబాబు



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : టిడిపి కి పట్టుకొమ్మలు అనుబంధ కమిటీ లేనని భీమిలి నియోజకవర్గ ఇన్ఛార్జ్ కోరాడ రాజబాబు అన్నారు.భీమిలి నియోజకవర్గ ఎస్సి సెల్ కమిటీని స్థానిక పార్టీ కార్యాలయంలో కోరాడ రాజబాబు ప్రకటించారు. అధ్యక్షులుగా పతివాడ రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా అధపాక మురళీ కృష్ణ తో కూడిన కమిటీని ప్రకటించారు. ఈ సంధర్భంగా రాజబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి అరాచకాలకు, అవినీతికి అడ్డూ అదుపు లేకుండా పోయిందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు పంగనామాలు పెట్టి ప్రభుత్వ స్టలాలను కబ్జా చేయడమే ధ్యేయంగా ఉందని అన్నారు. ప్రభుత్వ అరాచకాలను ప్రజలకు చేరవేయడంలో టి డి పి నాయకులు, కార్య కర్తలు ప్రణాలిక రచించి ప్రజలతో మమేకమై ఉండాలని కోరారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ, వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాతే దళితులపై దౌర్జన్యాలు, మహిళలపై హత్యాచారాలు ఎక్కువయ్యా యని అన్నారు. మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వం ఏదైనా ఉందంటే అధి ఒక్క ఈ ప్రభుత్వమేనని గంటా నూకరాజు అన్నారు. దళితులకే కాదు అన్ని వర్గాల ప్రజలను మోసం చేయడంలో దేశంలోనే నెంబర్ వన్ స్థానాన్ని భర్తీ చేసారని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో అందరం సంఘటితంగా పనిచేసి టీడీపీ అధికారంలోకి వచ్చేవిధంగా పని చేయాలని గంటా నూకరాజు కోరారు.

ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ కమిటీ నాయకులు నరవ రామారావు, దండి వెంకటేష్, ఇంటి నర్సింగరావు, బంకపల్లి కొండ, హరిబాబు, తెలుగు ఈశ్వరరావు, కుప్పిల గురుమూర్తి, చెన్నా అప్పలరాజు, తదితరుల పాల్గొన్నారు.

# మహిళా సాధికారికత పారిశ్రామిక రంగంలో నేటి స్త్రీల భాగస్వామ్యం

## -హెచ్‌పిసిఎల్ విశాఖ రిఫైనరీ




గాజువాక (విజయభాను న్యూస్ ): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్క రించుకొని మార్చి 8వ తేదీ మంగళవారం హెచ్‌పిసిఎల్ విశాఖ రిఫైనరీకి చెందిన మహిళలు మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. "జెండర్ ఈక్వాలిటీ టువర్డ్స్ సస్టైనబుల్ టుమారో (స్థిరమైన భవిత కోసం స్త్రీ పురుష సమానత్వం) " మరియు "బ్రేక్ ద బయాస్" అనే నినాదంతో ఈ వేడుకలకు శ్రీకారం చుట్టారు. సంస్థ ఏక్సిక్యూటివ్ డైరెక్టర్ వి.రతన్‌రాజ్ ఈ సందర్భంగా తన ముఖ్య ప్రసంగంలో హెచ్‌పిసిఎల్ మహిళాసాధికారతకు కట్టుబడి ఉందనీ, వారిని భవిష్యత్ మార్గదర్శకులుగా విజయం సాధించడానికీ వారి పూర్తి సామర్థ్యాన్ని ప్రదర్శించడానికి తగిన వీలూ, అవకాశాలని కల్పిస్తుందని పేర్కొన్నారు. అంతేకాకుండా, రాత్రి షిఫ్టులలో పని చేస్తూ, క్లిష్టమైన యూనిట్ల నిర్వహణలో మహిళా ఉద్యోగుల భాగస్వామ్యాన్ని, వారి సామర్థ్యాన్ని కూడా ఆయన కొనియాడారు. సంస్థ మానవ వనరుల విభాగం అధిపతి కె. నగేష్ మాట్లాడుతూ, 'హెచ్‌పి గురు, హెచ్‌పి హరిత, హలో హెచ్‌పి' మహిళా ఉద్యోగుల సంక్షేమాన్ని ప్రోత్సహించడంలో హెచ్‌పిసిఎల్ చేపడుతున్న కార్యక్రమాల వివరణనూ వివిధ కార్యక్రమాలలో మహిళల యొక్క భాగస్వామ్యం యొక్క ప్రాముఖ్యతను గూర్చి తెలియచేశారు.

ఐఐఎమ్ , ఇండియన్ నేవీ, ఇండియన్ ఫారెస్ట్ సర్వీసెస్‌కి చెందిన ప్రముఖ మహిళా వక్తలు ఈ సందర్భంగా వారి వారి ఉద్యోగ అనుభవాలను తెలియజేసి, మహిళా ఉద్యోగులకు స్ఫూర్తిని అందజేయడం ఈ కార్యక్రమానికి వన్నెను తెచ్చిపెట్టింది.

# వైస్ ఎంపిపి నాగమణికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

గొలుగొండ (విజయభాను న్యూస్): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం గొలుగొండ మండల వైస్ ఎంపిపి జక్కు నాగమణికి సచివాలయ ఉద్యోగులు, ఆర్‌బికే ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందజేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో జోగుంపేట సబ్ సెంటర్ ఇన్‌చార్జ్ సాయిమణి, రైతు భరోసా కేంద్రం ఇన్‌చార్జ్ సత్యవేణి, ఆశ వర్కర్ గాదె రమణమ్మలు ఉన్నారు.



# విజయభాను

## సంపాదకీయం

### మనిషి తనంతట తానుగా

నేటి పోటీతత్వ సమాజంలో మనిషి తనంతట తానుగా నిలదొక్కుకోవటానికి కావలసినది గోరంత విలువైన సమాచారం. కానీ నేడు దొరుకుతున్నది కొండంత విలువలేని సమాచారం. సమాచార ఆవశ్యకతకు సంబంధించి 'నెట్‌వర్క్ ఈజ్ నెట్‌వర్త్' అనే నూతన ఒరవడిని సూపర్ హబ్స్ పుస్తకంలో రచయిత డాక్టర్ సాంథ్రా నావిడి విశదీకరించారు. నెట్‌వర్క్ ద్వారా వచ్చే విలువైన సమాచారం ఆ వ్యక్తిని ఏ విధంగా సంపన్నుడిని చేస్తుందో తెలియపరచారు.

నేడు సామాజిక మాధ్యమాలు గుట్టలుగా విలు వ లేని సమాచారాన్ని చేరవేస్తున్నాయి. ఈ చేరవేతలతో ఆయా సంస్థలు తమ సంపద విలువను రెట్టింపు చేసుకుంటున్నాయి. 'హెల్త్ ఈజ్ వెల్త్' అని మరిచి 'ఇన్ఫర్మేషన్ ఈజ్ వెల్త్' అనే విధంగా ఆయా కంపెనీలు అనవసర సమాచారాన్ని చేరవేస్తూ వాటి కి లైకులతో చక్కర్లు కొట్టిస్తున్నాయి. కరోనా వల్ల లాభపడ్డవి ఇలాంటి సామాజిక మాధ్యమ సంస్థలే.

విలువైన సంపదను సృష్టించే సమాచారం సామాజిక మాధ్యమాలైన ట్విటర్‌లో ట్వీట్ అవ్వ దు, ఫేస్‌బుక్‌లో పోస్టవ్వదు. మొన్నటికి మొన్న ఒక ప్రముఖ ఐటీ కంపెనీ కో ఫౌండర్ వంద కోట్ల పెట్టుబడితో అదే కంపెనీ వాటాలను కొనుగోలు చేశాడు. ఆ మర్నాడు ఐటీ రంగ హెచ్1 -బీ వీసాలపై సానుకూల వార్త వెలువడటంతో ఐటీ కంపెనీల షేర్ల ధరలు గణనీయంగా పెరిగాయి. ముందస్తు సమాచారం ఎంత విలువైందో దీనిని బట్టి తెలుస్తున్నది.

సమాచారమే విజయ సోపానం

విలువైన సమాచారానికి కావలసిన నెట్‌వర్క్ పిరమిడ్ ఆకారంలో పై అంచున ఉండే ఐదు శాతం ప్రజానీకానికి మాత్రమే లభ్యమవుతున్నది. వివిధ కంపెనీలు, కొత్త ప్రాజెక్టులు, రాజకీయాంశాలు, రెగ్యులేషన్స్, పన్నుల్లో వచ్చే మార్పుచేర్పులు, ప్రోత్సాహకాలు తదితర సమాచారం హై నెట్‌వర్క్ పుణ్యమాని సంపన్ను లకే అందుతున్నది. సామాన్యుడికి అందుబాటులో ఉండటం లేదు.

విలువైన సంపదను సృష్టించే సమాచారం సామాజిక మాధ్యమాలైన ట్విటర్‌లో ట్వీట్ అవ్వ దు, ఫేస్‌బుక్‌లో పోస్టవ్వదు. ఒకవేళ ట్వీట్ అయి నా ఆ వార్త ఉపయోగం ఎన్నటికీ ఉండదు. మొన్నటికి మొన్న ఒక ప్రముఖ ఐటీ కంపెనీ కో ఫౌండర్ వంద కోట్ల పెట్టుబడితో అదే కంపెనీ వాటాలను కొనుగోలు చేశాడు. ఆ మర్నాడు ఐటీ రంగ హెచ్1 -బీ వీసాలపై సానుకూల వార్త వెలువడటంతో ఐటీ కంపెనీల షేర్ల ధరలు గణనీయంగా పెరిగా యి. ముందస్తు సమాచారం ఎంత విలువైందో దీనిని బట్టి తెలుస్తున్నది. భూత భవిష్యత్ వర్తమానాల్లో సమాచారానికి ఎన్నడూ లాక్‌డౌన్ ఉండదు. నేటి యూట్యూబ్ ఛానెల్స్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్‌లలో అవసరమైన, అవసరం లేని సమాచారం నిరంతరాయంగా రావడం వల్ల ప్రజల అమూల్యమైన సమయం, ఆర్థిక వనరులు వృథా అవుతున్నాయి. నేడు సాంకేతికత గణనీయంగా అభివృద్ధి చెందడంతో మనిషి తనకు అన్నీ తెలుసునని గర్వించాడు. కానీ మందు లేని మాయరోగానికి తలదించి, మరొక అద్భుత శక్తి కోసం ఎదురుచూస్తున్నాడు. అలాగే నేటి సామాజిక మాధ్యమాలు నవ యువతరానికి ఉపయోగపడకపోయినా ఫరవాలేదు కానీ వారిని పెడదారి పట్టించకూడదు.

నేడు సామాజిక మాధ్యమాలు గుట్టలుగా విలు వ లేని సమాచారాన్ని చేరవేస్తున్నాయి. ఈ చేరవేతలతో ఆయా సంస్థలు తమ సంపద విలువను రెట్టింపు చేసుకుంటున్నాయి. 'హెల్త్ ఈజ్ వెల్త్' అని మరిచి 'ఇన్ఫర్మేషన్ ఈజ్ వెల్త్' అనే విధంగా ఆయా కంపెనీలు అనవసర సమాచారాన్ని చేరవేస్తూ వాటి కి లైకులతో చక్కర్లు కొట్టిస్తున్నాయి. కరోనా వల్ల లాభపడ్డవి ఇలాంటి సామాజిక మాధ్యమ సంస్థలే. లాక్‌డౌన్ మూలంగా ఈ సంస్థలు అనేకానేక కొత్త చందాదారులను చేర్చుకొని సంపదను వృద్ధిబాటన పట్టించాయి. వీటి మూలంగా టెలికాం సంస్థలు కూడా లాభాల బాట పడుతున్నాయి.

# అక్రమ నిర్మాణాన్ని ఆపించండి

*- తమ స్థలాన్ని తమకు ఇప్పించాలని జీవీఎంసీ అధికారులను కోరిన బాధితులు*




డాబాగార్డెన్స్ (విజయభాను న్యూస్) : తమ ఇంటి స్థలంలో కొంతమంది ఆక్రమణదారులు అక్రమ నిర్మాణం చేపడుతున్నారని, ఈ అక్రమ నిర్మాణాన్ని ఆపాలని జోన్ త్రీ జీవీఎంసీ అధికారులు పిర్యాదు చేసినప్పటికీ వారు స్పందించడం లేదని కే ఆర్ ఎం కోలనికి చెందిన పెంటా జోయసీ, వాసంతి, బేబీ సునీత ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా డాబాగార్డెన్స్ విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో పాల్గొని వారు మాట్లాడారు.10 వ వార్డ్ కే ఆర్ ఎం కాలనీ లో సర్వే నెంబర్ 7 లో డోర్ నెంబర్ 53-38-21 కి చెందిన స్థలం తమ తండ్రి పెంటా సూర్యారావు, చిన్నాన్న పెంటా రామదాసు ద్వారా తమకు దాఖలు పడ్డాయాన్నారు. ఈ స్థలం 1971 తమ తండ్రి చిన్నాన్న కొనుగోలు చేసారని. అప్పట్లో ఆ స్థలాన్ని కొంతమంది అనదికారంగా ఆక్రమించే ప్రయత్నం చెయ్యడం తో కోర్టును అశ్రాయించారని చెప్పారు. 1979 లో కోర్ట్ లో కేసు వెయ్యగా 1987లో కోర్ట్ ఆ స్థలం పై సర్వహక్కులు తమకే చెందేలా సూట్ నెంబర్ 1630/1979 మరియు 1608/1979 లపై డిక్రి ఇచ్చిందని చెప్పారు.కాలక్రమేణా తమ తండ్రి, చిన్నాన్న కాలం చెయ్యడం తో ఆ స్థలం లో తోట రామారావు, తోట అన్నపూర్ణ దంపతులు తమ స్థలంలో నిర్మాణం చెప్పట్టే ప్రయత్నం చేసారని .ఈ విషయమై స్పందనలో పిర్యాదు చెయ్యడంతో నిర్మాణాన్ని కొంతకాలం నిలిపివేశారని చెప్పారు. మరల కొన్ని రోజుల తర్వాత యధావిధిగా నిర్మాణం ప్రారంభించారని వాపోయారు. అక్రమ నిర్మాణం పై తాము జీవీఎంసీ జోన్ త్రీ అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని, తామంతా మహిళలు కావడం వలన తమని తోట అన్నపూర్ణ దంపతులు భయాందోళనకు గురిచేస్తున్నారన్నారు.

తమకు సర్వహక్కులు ఉన్న స్థలంలో దురాక్రమదారులు అక్రమ నిర్మాణం చేపడుతుంటే మహిళలైన తమ ఫిర్యాదును జోన్ త్రీ అధికారులు పట్టించుకోకపోవడం పై వారు ఆవేదన వ్యక్తం చేశారు.జీవీఎంసీ కమిషనర్ తమ పిర్యాదు పై స్పందించి తమకు న్యాయం చెయ్యాలని, సంబందిత అధికారులు అక్రమ నిర్మాణం చేపడుతున్న వ్యక్తులపై చర్యలు చేపట్టిన తమ స్థలం తమకు ఇప్పించాలని కోరారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళకు వందనం

*- ఐ.జి ఎల్.కె.వి.రంగారావు*



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖపట్నం రేంజ్ ఐ.జి. ఎల్.కె.వి.రంగారావు తమ కార్యాలయములో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రేంజ్ పరిధిలో పనిచేస్తున్న మహిళా పోలీసు అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు అన్ని రంగాల్లో ముందంజ లో ఉన్నారన్నారు. ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తూ విభిన్న రంగాలలో విజయాలు సాధిస్తున్నారన్నారు. మహిళ ఉద్యోగినిగా, కుటుంబంలో విభిన్నమైన పాత్రలను పోషిస్తూ, కుటుంబాలను ఉన్నతంగా నిలిపేందుకు కృషి చేస్తున్నారని, అటువంటి మహిళలను ప్రతీ ఒక్కరూ గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ సంధర్భంగా మహిళా పోలీసు అధికారులైన విజయనగరం జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఐపీఎస్, కుమారి ఎన్.శ్రీదేవిరావు, అదనపు ఎస్.పి., ఎస్.ఈ.బి., విజయనగరం - ఏం.శ్రావణి, డి.ఎస్.పి., పాలకొండ (ఈ కార్యక్రమంకు అందుబాటులో లేనందున వారికి జ్ఞాపికలను అందజేశారు) - బి.విమలకుమారి, అదనపు ఎస్.పి., మెరైన్ శారధ ఏ.వో.,డి.పి.వో., విశాఖపట్నం ఇతర కార్యాలయ మహిళ సిబ్బందికి జ్ఞాపికలు అందజేశారు.

## నేటి సమాజంలో మహిళలు పురుషులకు ధీటుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారు

### ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ.ఏ.నారాయణరావు



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : నేటి సమాజంలో మహిళలు పురుషులకు ధీటుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ.ఏ.నారాయణరావు అన్నారు.విశాఖ నగర మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో జాలరిపేట బదిరుల పాఠశాల లో మహిళా దినోత్సవ వేడుకలు బధిర విద్యార్థుల నడుమ ఉత్సాహంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన నారాయణ రావు మాట్లాడుతూ మహిళలు ఏ రూపంలో వివక్షకు గురికాకుండా కాపాడుకుందామని, మహిళల భద్రతకు అన్నివిధాలా భరోసా ఇవ్వాలని కోరారు.మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.విశాఖ నగర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దేవర నాగ సునందా దేవి మాట్లాడుతూ మహిళలకు రిజర్వేషన్లు, ఆస్తిహక్కు కల్పించినా దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. స్వేచ్ఛ,ఆర్థిక, సమానత్వ హక్కులు కల్పించినా ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా హింస,దాడులు తప్పడం లేదని విచారం వ్యక్తం చేసారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణకు పటిష్టమైన చట్టాలు రూపొందించి భరోసానివ్వాలని సునందా దేవి డిమాండ్ చేసారు. మహిళామణులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేరారు.అనంతరం దాదాపు ఏభై మంది బధిర విద్యార్థులకు భోజనాన్ని ఏర్పాటుచేసి నాయకులు,మహిళా కార్యకర్తలు వడ్డన కార్యక్రమంలో పాల్గొన్నారు.పేద మహిళలకు చీరలు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు గొంపా గోవింద్, నాయకులు గుత్తుల శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, చినబాబు,వెంకటరమణ, అప్పలనాయుడు,పరదేశి,కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కిమిడి దేవి, వరాలమ్మ,శ్రావణి, బుజ్జి,వెంకటలక్ష్మి,రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద సంస్థ ఆధ్వర్యంలో.. ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు..



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : వంగత ద్రోణంరాజు శ్రీనివాస్ సతీమణి శశి శ్రీనివాస్ ను ఘనంగా సత్కరించి సంస్థ సభ్యులు

విశాఖ, వన్టౌన్లో ఉన్న వివేకానంద సంస్థ ఆధ్వర్యంలో.. మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి..

ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు..

రామాయణ, శ్రీకృష్ణావతార ప్రవచనాలను..

భక్తకోటికి అందించి, భక్తి మార్గంలో నడిపించిన..

దివంగత శ్రీ ద్రోణంరాజు శ్రీనివాస్, సతీమణి, శశి శ్రీనివాస్ ను సంస్థ మహిళా సభ్యులు ఘనంగా సత్కరించారు.. అంతకుముందు వివేకానంద సంస్థలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు..ఘనంగా అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ ద్రోణంరాజు శ్రీవాత్సవ, చిన్న శ్రీను, సంస్థ అధ్యక్షుడు అప్పారావు పాల్గొన్నారు.

# మహిళలు అత్యంత శక్తివంతులు

*- స్నేహాంజలి ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళాదినోత్సవ వేడుకలు - అలరించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు*




సీతంపేట(విజయభాను న్యూస్) : మహిళలను పూజించడం ద్వారా సాక్షాత్తు దేవతలకు సంతోషం కలిగించే అంశమని, ఎక్కడైతే స్త్రీలు పూజింపబడతారో అక్కడ సమాజం కూడా అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తుందని పలువురు ప్రముఖులు కొనియాడారు.మంగళవారం రాత్రి పౌరగ్రంథాలయంలో స్నేహాంజలి ఆర్ట్స్ సంస్థ అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించింది. ఆ సంస్థ అధ్యక్షుడు వి.ఎన్.మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విభిన్న రంగాల్లో ప్రతిభావంతులైన 11 మంది మహిళా మూర్తులను ఘనంగా సత్కరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి సెంచూరియన్ యూనివర్సిటీ వీసీ ఆచార్య జి.ఎస్.ఎన్.రాజు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబులు అతిధులుగా హాజరై మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ వినూత్నమైన ప్రతిభను చూపుతున్నారని ప్రశంసించారు. మహిళలు అత్యంత శక్తివంతులని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ దుర్గాప్రసాద్, కొణతాల రాజు, సంఘ సేవకురాలు సిమ్మ భాగ్యలక్ష్మి తదితరులంతా పాల్గొన్నారు. మహిళా దినోత్సవం నేపథ్యంలో నారీశక్తి పురస్కార గ్రహీత ఏయూ ఆంగ్లవిభాగ అధ్యాపకురాలు ఎస్.ప్రసన్నశ్రీతో పాటు పోలీస్ అధికారి బంగారుపాప, న్యాయవాది జానకిదేవి, మనూపల్ల , అనిత, విజయజ్యోతి, శారద, భాగ్యలక్ష్మి, సి.వి.రాజేశ్వరి, శైలజ తదితరలను ఘనంగా సత్కరించారు. వీరందరికి పలువురు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి.

## మహిళలు విభిన్న రంగాలలో విజయాలు సాధిస్తున్నారు..



విశాఖపట్నం (విజయభాను న్యూస్) :ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తూ మహిళలు విభిన్న రంగాలలో విజయాలు సాధిస్తున్నారని వెస్ట్ సబ్ డివిజన్ క్రైమ్ సి.ఐ బీర.లూథర్ బాబు పెర్కొన్నారు. ఈమేరకు వెస్ట్ సబ్ డివిజన్ క్రైమ్స్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న మహిళా పోలీసు అధికారులకు క్రైమ్ ఎస్.ఐ లకు సి.ఐ లూథర్ బాబు మహిళా దినోత్సవ శుభకాంక్షలు తెలియజేసారు. ఈసందర్బంగా కంచరపాలెం క్రైమ్ పోలీసు స్టేషన్ లో మంగళవారం మహిళా పోలీసు సిబ్బందికి మహిళా దినోత్సవ వేడుకలను పురష్కరించుకుని ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈసందర్బంగా మహిళ ఉద్యోగినిగా, కుటుంబాల్లో విభిన్నమైన పాత్రలను పోషిస్తూ, కుటుంబాలను ఉన్నతంగా నిలిపేందుకు కృషి చేస్తున్నారని, అటువంటి మహిళలను ప్రతీ ఒక్కరూ గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో బాగంగా కంచరపాలెం ఎస్.ఐ దివ్య భారతి, గోపాలపట్నం ఎ.ఎస్.ఐ గోవిందమ్మా, హెచ్.సి లు భవాని, భారతి,మహేశ్వరీ పోలీస్ కానిస్టేబుల్ సుజాత, పైడితల్లి, మల్లీశ్వరి,హైమలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కంచరపాలెం, ఎయిర్ పోర్టు, గోపాలపట్నం, పెందుర్తి, ఆరిలోవ క్రైమ్ సబ్ ఇనస్పెక్టర్ లు సుదర్శన్ రావు, కాంతారావు, సత్యనారాయణ రాధాకృష్ణ, శివ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# శరభగుడలో ప్రతి ఇంటికి తాగునీరు అందించాలి సర్పంచ్ దాసుబాబు



అరకులోయ (విజయ భాను న్యూస్) మండల కేంద్రంలో గల సరబగుడా క్వాలనిలో త్రాగునీటి తీవ్రత ఉండటంతో ఎండా కాలం దృష్టిలో పెట్టుకొని ధానమంత్రి జలజీవన్ మిషన్ నిధుల చాలకపోతే పంచాయతీ నుంచి కేటా యిస్తాం. పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసు బాబు శరభగుడ గ్రామంలో ప్రతి ఇంటికీ కుళాయిలు వేసి రక్షిత మంచినీరు అందించాలని పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు అన్నారు. ఈ గ్రామంలో అందరికీ తాగునీరు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న జలజీవన్ మిషన్ నిధులు చాలకపోతే పంచాయతీ నుంచి నిధులు కేటాయిస్తామని ఆయన స్పష్టం చేశారు. పెదలబుడు పంచాయతీ పరిధిలో గల శరభగుడలో తాగునీటి సదుపాయం కల్పించేందుకు రూ.7.20లక్షల ప్రధాన మంత్రి జలజీవన్ మిషన్ నిధులు మంజూరయ్యాయి. ఆ పథకం పనులకు ఆయన మంగళవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెదలబుడు వైఎస్ సర్పంచ్ విజయ నిర్మల, ఎంపీటీసీ -1 భీమరాజు, ఎంపీటీసీ -2 దురియా ఆనంద్, ఎంపీటీసీ -3 సమర్థి శత్రుగుణ, స్థానిక వార్డుమెంబర్ కొర్రా అప్పలమ్మ, గ్రామ వార్డు సభ్యులు కిల్లో నాగరాజు, సోమరాజు, చందు, త్రినాథ్, జేఏసీ నాయకుడు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# నెలవారీ పింఛనుదార్ల నుంచి

## చెత్తపన్ను వసూలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ గాజువాక సీపీఎం నిరసన



గాజువాక : (విజయ భాను న్యూస్ ): నెలవారీ పింఛనుదార్ల నుంచి చెత్త పన్ను వసూలు చేయడాన్ని నిరసిస్తూ సీపీఎం ఆధ్వ ర్యంలో మంగళవారం షీలానగర్ సచివాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు జి సుబ్బారావు మాట్లాడుతూ...

నెలవారీ పింఛన్ తో కుటుంబాన్ని పోషించుకుంటున్న వృద్ధులు, వితంతువుల నుంచి చెత్త పన్ను వసూలు చేయడం సరైన విధానం కాదన్నారు. అభివృద్ధిని పక్కన పెట్టి ప్రజలపై భారాలు మోపే విధానాన్ని సీపీఎం ఖండిస్తుందని తెలిపారు. అనంతరం సచివాలయ అధికారులకు వినతిపత్రం సమర్పించారు.

# యంగ్ మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో (గణిత గుర్తు) డే విషయంపై వ్యాస రచన పోటీలు



పరవాడ (విజయభాను న్యూస్) : మార్చి 14న అంతర్జాతీయ పై (గణిత గుర్తు) దినోత్సవం సందర్భంగా నేడు యంగ్ మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటలకు వ్యాస రచన పోటీలు జరుగుతాయని అసోసియేషన్ కార్యదర్శి చుక్క రవికుమార్ తెలిపారు. మండలంలో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థి, విద్యార్థినులు ఉదయం 9 గంటలకు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు వచ్చి తమ వివరాలను నమోదు చేసుకోవాలని 10 గంటలకు పోటీలు ప్రారంభించబడతాయని, పోటీలలో గెలుపొందిన విజేతలకు 14 మార్చిన ఉదయం10 గంటలకు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందని అధ్యక్షులు గండి ఈశ్వరరావు ,కార్యదర్శి చుక్కరవికుమార్ తెలియజేశారు.

# జూనియర్ ఆర్టిస్టుల పేమెంట్లు పెంచాలని కోరుతూ వినతిపత్రం అందజేత



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : జూనియర్ ఆర్టిస్టుల పేమెంట్లు పెంచాలని కోరుతూ మంగళవారం సినీ ఏజెంట్లు రాంబాబు, దిలీప్‌ని అల్లిపురం లో కలిసి వినతి పత్రాలు ఇచ్చాము.

అదే విధంగా జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం దగ్గర మరో ఏజెంట్ శ్రీనివాస్ ని కలిసి వినతి పత్రం ఇచ్చాము. ఈ కార్యక్రమంలో రెడ్డి, బాల గంగాధర్, తిరుమలేష్, జానకి రామ్, మహేష్, ఆలీ, సునీల్, విజయ్, రమేష్, మరియాదాస్, నాగార్జున, శశి, టైలర్ శ్రీను, సుందరరావు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## యస్టీ కమీషన్ డాక్టర్ కుంబా రవిబాబు కార్యక్రమంనకు మండల అధికారులందరూ హాజరకావలెను

### ఎం. వెంకటవరప్రసాద్ తహసీల్దార్, అనంతగిరి



అనంతగిరి (విజయభాను న్యూస్) : అనంతగిరి మండలము లో పని చేయుచున్న అందరు మండల స్తాయి అదికారులకు తహసీల్దార్ అనంతగిరి వారు అందరిఅధికారులకుతే .09.03.2022 దీన యస్ స్టీ కమీషన్ చైర్మేన్ కుంబా రవిబాబు య్యెక్క అదికారిక పర్యటన లో భాగంగా అనంతగిరి లో అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశము ఏర్పాటు చేసియున్నారు. కావున మీ మీ శాఖల పరిదిలో గల ప్రగతి నివేదికలుతో తే09.03.2022 దీ ఉదయము 10..30 గంటలకు అనంతగిరి లో గల వెలుగు కార్యాలయ సమావేశ మందిరము లో సిద్దము గా వుండ వలెన నిమండలంలో గల అందరు అధికారులకుతహాశీల్దారు మండల అభివృద్ధి అధికారులు పత్రికలకు తెలియపరిచారు,

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

### మాకవరపాలెం ఎంపిపి రుత్తల సత్యానారాయణ




మాకవరపాలెం (విజయభాను న్యూస్) : మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మాకవరపాలెం ఎంపిపి రుత్తల సత్యనారాయణ అన్నారు. మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మాకవరపాలెం మండల వెలుగు కార్యాలయం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, మహిళ అభ్యున్నతికి తోడ్పడి ఇటు ప్రజలకు, అటు ప్రభుత్వానికి మెరుగైన సేవలు అందించే దిశగా కృషి చేయాలని కోరారు. మహిళలకు అన్ని రంగాల్లో అధిక ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం ఒక్క జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంమే అని కొనియాడారు. అదే విధంగా మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రుత్తల లక్ష్మి, రాజారావు, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నేచర్ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



అనంతగిరి (విజయభాను న్యూస్): అనంతగిరి మండలం బగ్మరవలస గ్రామంలో నేచర్ క్రియాశీల స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా అంత ర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టోకూరు, కొండిబ సెగ్మెంట్ ఎంపీటీసీ రత్నకుమారి హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆమె మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు మహారాణులని ప్రస్తావించారు, ఈ మహిళా దినోత్సవం జరుపుకొనుటకు గల కారణాలను ఆమె మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావడం చాలా సంతోషం ఈ యొక్క మహిళా దినోత్సవ కార్యక్రమంలో తాను వచ్చి పాల్గొని, తోటి మహిళలతో తమ యొక్క అభిప్రాయాలు వ్యక్తపరచడం ఎంతో ఆనందంగా ఉందని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నేచర్ సంస్థ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, నేచర్ బోర్డు మెంబర్ శ్రీదేవి మాట్లాడుతూ ప్రపంచంలో మహిళల సేవలు మరువలేనిదని ప్రతి కుటుంబానికి మహిళ ఆధారమని భారతదేశంలో అన్ని రంగాలలో మహిళలకు ప్రాధాన్యం ఇస్తూ వారి అభ్యున్నతికి మహిళా సాధికారతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక గౌరవం కల్పించడం హర్షణీయం .సింధు ఇలా పలువురు వారి వారి రంగాల్లో నిష్ణాతులుగా ప్రగతిని సాధిస్తూ మహిళలకు ఆదర్శంగా నిలిచారన్నారు.

# పాడేరు ఎమ్మెల్యే భాగ్యమ్మ కు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి



పాడేరు (విజయభాను) అమరావతిలో శాసన సభ సమావేశాలకు వెళ్ళిన ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్య లక్ష్మి గౌరవ ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డిని కలిసిన సందర్భంలో విషయం తెలుసు కున్న ముఖ్యమంత్రి వర్యులు వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్య లక్ష్మికి జన్మ దిన శుభాకాంక్షలు తెలుపుతూ తూ నిండు నూరేళు జీవిం చాలని సుఖసంతో షాలతో ఉండాలని ఇలాంటి పదవులు ఎన్నెన్నో చేయాలని ప్రజలకు మరింత సేవచేసే భాగ్యం కావాలని మనసారా దీవించి ఆశీర్వదించారు.

## షార్ట్ సర్క్యూట్‌తో నాలుగు ఇళ్లు దగ్ధం రోడ్డున పడ్డ నాలుగు కుటుంబాలు



కొయ్యూరు (విజయభాను న్యూస్) : కొయ్యూరు మండలం కినపర్తి పంచాయతీ ములగలమెట్ట గ్రామంలో మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా నాలుగు ఇళ్ళు దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన పాటుకూరి రాజు, మాదాల గంగరాజు, మాదాల దుర్గాప్రసాద్, సెగ్గె పోతురాజుల ఇల్లు పూర్తిగా కాలిపోయాయి. ఆ సమయంలో ఇంట్లో వాళ్లందరూ జీడిమామిడి తోటలోకి తుప్పలు కొట్టుకోవడం కోసం వెళ్లడంతో ప్రాణ నష్టం జరుగలేదు. ఈ సందర్భంగా బాధితులు సర్వం కోల్పోయామని, కట్టుబట్టలతో మాత్రమే మిగిలామని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. తమని ప్రభుత్వమే ఆదుకోవాలి వారు కోరుతున్నారు.

# పరవాడ పైడిమాంబ గోడపత్రిక అవిష్కరణ

## ముఖ్య అతిథిగా పరవాడ ఎంపీపీ పైలా హాజరు



పరవాడ (విజయభాను న్యూస్) : మండలకేంద్రమైన పరవాడ ప్రజల అరాధ్యదేవతైన శ్రీశ్రీశ్రీ పైడిమాంబ అమ్మవారి పండుగ గోడపత్రికను మంగళవారం పరవాడ పంచాయితీ కార్యలయంలో అవిష్కరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా స్దానిక ఎంపిపి పైలవెంకటపద్మలక్ష్మి శ్రీనువాస్ ,పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పల నాయుడు, మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు హజరై వీళ్ళు చేతులు మీదగా పైడిమాంబ అమ్మవారి గోడ పత్రికను అవిష్కరించారు.

అనంతరము అతిథిలు మాట్లడుతూ ప్రతిఏడాదిలాగే ఈ ఎడాదికూడా పైడిమాంబ అమ్మవారి పండుగ మహోత్సవాన్ని ఈనెల 13వతేథి నుండి 15వతేథి వరుకు అంగ రంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేసామనీ తెలిపారు.

చుట్టప్రక్కల గ్రామప్రజలందరూ పాల్గోనీ ఈకార్యక్రమాలు అన్నింటినీ జయప్రదం చేయాలానీ కోరారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండారు రామారావు,పెద్ద చెరువు అయకట్టు దారుల సంఘం ప్రెసిడెంట్ రెడ్డి శ్రీనువాసురావు, పోతల అప్పల నాయుడు, సిరపురపు రాజేష్ ,కూంద్రపు చినబాబు, పైల టివి అప్పారావు,ఇల్లపు ప్రవీణ్ తదితర్లు పాల్గోన్నారు.

## 2లీటర్లతో ఒకరు అరెస్టు



గొలుగొండ (విజయభాను న్యూస్) : గొలుగొండ మండలం శ్రీరాంపురం గ్రామంలో నాటుసారా విక్రయా లపై దాడులు చేసి రెండు లీటర్ల నాటుసారా పట్టుకున్నామని గొలుగొండ ఎస్సై ధనుంజయనాయుడు తెలిపారు. గ్రామంలో దాడులు నిర్వహించి దేముడు నాయుడును అదుపులో తీసుకోవడం జరిగిందన్నారు.

# ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు

## టీడీపీ మండల అధ్యక్షుడు కిల్లో బలరాం ఆధ్వర్యంలో

### ముఖ్య అతిథిగా అరకు నియోజకవర్గ ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు (విజయభాను న్యూస్) : గిద్దులపుట్టు గ్రామ మహిళలందరూ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కి ఘన స్వాగతం పలికారు అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచం మహిళ దినోత్సవంలో పాల్గోవటం చాలా ఆనందంగా ఉందని గిరిజన ప్రాంతాల్లో జి ఓ నెం 3 రద్దు చేయడం వల్ల గిరిజన ప్రాంతంలో చదువుకున్న యువతి యువకులు నిరుద్యోగులుగా మిగిలి పోతున్నారని మహిళలు ఆది పరసక్తులని ప్రతి ఒక్కరూ మహిళలకు గౌరవించాలని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు ఖాయమని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కిల్లో బలరాం,అరకు పార్లమెంట్ ఆర్గనైషన్ సెక్రటరి పాంగి శాస్త్రిబాబు,టీడిపి మండల ప్రధాన కార్యదర్శి జగత్ రాయ్, టీడిపి సీనియర్ నాయకులు అడికటియ తిరుపతిరావు, శంకరరావు,ప్రభాకర్, చిన్నిబాబు, చిరంజివి,సదానందం, దొంబుధర్,అరకు నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు పలసీ శశి భూషణ్ నాయుడు, సుజనకోట సర్పంచ్ రమేష్, బాకురు సర్పంచ్ బాకురు వెంకట రమణ రాజు,దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, పెదబయలు వైస్ ఎంపిపి పాంగి దన్ను,మాజీ జెడ్పీటీసీ సాగర సుబ్బారావు, మాజీ సర్పంచ్ కూడ వెంకటరావు, పెదబయలు మండల నాయకులు తంగుల మహేష్, అరకు నియోజకవర్గ ఐటీడీపి కో కన్వీనర్ శివ సాగర్,త్రినాథ్,మురళి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే మహిళా సాధికారత సాధ్యం

### భీమిలి ఇంఛార్జ్ కోరాడ రాజబాబు




భీమునిపట్నం (విజయభాను న్యూస్) : మహిళలకు విలువలతో కూడిన గౌరవం, సమాజంలో ప్రత్యేకమైన గుర్తింపు వచ్చిందంటే అది అన్న నందమూరి తారకరామారావు స్థాపించిన టి డి పి తోనే సాధ్యమని భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురష్కరించుకొని స్థానిక టి డి పి కార్యాలయంలో విశాఖ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కోరాడ రాజబాబు మహిళా మణులకు శాలువా, పుష్ప గుచ్ఛంతో సత్కరించిన అనంతరం మాట్లాడుతూ మహిళా సాధికారత తెలుగుదేశం పార్టీ ఆశయమని అన్నారు. అందుకే నాటి నుండి నేటివరకు మహిళలకు ఉన్నతమైన గౌరవం, స్థానం ఇవ్వడంలో టి డి పి ఎప్పుడూ ముందు ఉంటాదని అన్నారు. మహిళలకు ఆస్థి వాటాలో సమాన హక్కుని కల్పించింది, చట్ట సభల్లో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది కేవలం తెలుగుదేశం పార్టీ ఒక్కటేనని అన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాదు కుటుంబ పోషణలో, కుటుంబ భారాన్ని మోయడంలో మగవారికి.ఎక్కడా తక్కువ కాదు అని నిరూపించి, ఆవిధంగా వారికి అవకాశం కల్పించింది తెలుగుదేశం పార్టీ అని అన్నారు. మహిళలను సంఘటిత పరిచి వారికి సమాజంలో ఉన్నతమైన గౌరవాన్ని పెంచి తలెత్తి.నడిచేటట్లు చేసింది తెలుగుదేశం పార్టీ అని కోరాడ రాజబాబు అన్నారు. రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ స్త్రీ లేకపోతే జననం లేదు.. స్త్రీ లేకపోతే గమనం లేదు.. స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు .. స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదని.. అంతటి శక్తివమతమైన మహిలందరికీ ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు అని చెప్పారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంకి ముందు మహిళల పట్ల వివక్ష ఉండేదని కానీ అన్న నందమూరి తారక రామారావు పార్టీని ఏర్పాటు చేసిన తరువాత రాష్ట్రంలో ఉండే ప్రతీ ఆడపడుచుకి సముచితమైన గౌరవం ఇచ్చారని అన్నారు. ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో గాని, వ్యాపార రంగానికి కావలసిన నైపుణ్య శిక్షనలో గాని ఎక్కువ అవకాశాలు ఇచ్చి ప్రోత్సహించారని అన్నారు. అందుకే తెలుగుదేశం పార్టీకి పట్టుకొమ్మలుగా మహిళలు వెన్నంటి ఉంటారని గంటా నూకరాజు అన్నారు. టి డి పి జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు బోయి రమాదేవి మాట్లాడుతూ దేశంలో ఉండే రాష్ట్రాలు సర్వతోముఖాంభివృద్ది చెందడానికి పోటీపడితే, ఈ రాష్ట్రం మాత్రం మహిళలపై హత్యాచారాలు, మైనర్ బాలికలపై లైంగిక దాడులతో నెంబర్ వన్ స్థానాన్ని ఆక్రమించిందని అన్నారు. మహిళల రక్షణ కోసం తూతూ మంత్రంగా దిశ చట్టాన్ని పెట్టినా చట్టంగా రూపాంతరం చెందడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కురిమిన లీలావతి మాట్లాడుతూ మహికా సాధికారిక అనే పదానికి అర్థం తెలియని ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ఒక్క వైసిపి ప్రభుత్వమేనని అన్నారు. టి డి పి హయాంలో మహిళ రక్షణ కోసం వారి 2స్వావలంవన కోసం డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి నిధులు కేటాయిస్తే వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలు దాచుకున్న ఇన్సూరెన్స్ డబ్బులను కూడా కాజేసే స్థాయికి వచ్చారంటే ఈ ప్రభుత్వానికి మహిళల పట్ల ఎంత గౌరవం ఉందో అర్థమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 5,7 వార్డు కార్పొరేటర్లు మొల్లి హేమలత, పిల్లా మంగమ్మ, తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కురిమిన లీలావతి, మాజీ ఎంపిపి యరబాల కృష్ణవేణి, మాజీ కౌన్సిలర్ పుక్కళ్ళ లక్ష్మీ కుమారి, భీమిలి డివిజన్ మహిళా అధ్యక్షులు పైడిపల్లి ఎల్లయ్యమ్మ, వాసుపల్లి మంగమ్మ, చెన్నా వరలక్ష్మి,మంగాదేవి, పిల్లా వెంకటరావు, వాసుపల్లి పోలమ్మ మరియు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## వృద్ధులకు భోజనాలు, స్వీట్లు పండ్లు పంపిణీ

సబ్బవరం (విజయభాను న్యూస్) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వైసిపి మహిళా నాయకురాలు దెడ్డంపద్మావతి అధ్వర్యంలో సాయి నగర్ మహిళా సంఘం తరుపున, మహిళలు అందరూ కలిసి మంగళవారం వృద్ధాశ్రమానికి వెళ్లి అక్కడ ఉన్న వృద్ధులు అందరికి భోజనాలు, పళ్లు, స్వీట్లు ఇవ్వడం జరిగింది. అలానే ఆ వృద్ధ ఆశ్రమానికి సాయి నగర్ మహిళా సంఘం తరుపున ధన సహాయం చేయడం జరిగింది . ఈ కరిక్రమంలో మహిళలు అందరూ కలిసి వృద్ధాశ్రమానికి వెళ్లి కొంతసేపు వల్లతో మాట్లాడడం జరిగింది.

## కొత్తూరు కెజిబివి పాఠశాలలో...



అనంతగిరి (విజయ భాను న్యూస్) : మండల ఉద్యోగ, ఉపా ధ్యాయ, రాజకీయ, అధి కార అనాధికార, ప్రజా సంఘాల ఆద్వర్యంలో ఘనంగా మహిళ దినో త్సవం కార్య క్రమంలో అనంతగిరి మండల పరిషత్ అధ్యక్షురాలు శెట్టి. నీలవేణి, ఆంధ్ర ్ప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ కొర్రా. రామలక్ష్మి, చిలకలగెడ్డ ఎంపీటీసీ సభ్యులు తడబారికి మెతులలి, మండల విద్యా శాఖాధికారి ఎల్.బి. వెంకట రావు, అగ్రికల్చర్ ఆపీసర్ మరియు పలు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, ఐద్వ అధ్యక్షులు జయ గారులి సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో మండలంలో వివిధ సంఘాల నాయకులు మరియు సీనియర్ ఉపాధ్యాయినిలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళ సంఘం ఆధ్వర్యంలో......



అనంతగిరి (విజయ భాను న్యూస్) : అనంతగిరి గిరిజన సంఘం కార్యాలయంలో మహిళ సంఘం అధ్యక్షులు బాక.కాసులమ్మ అధ్యక్షతన జరిగిందిఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షులు జి.కళవతి మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని స్త్రీ, పరుషులు సమానమేనని అన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, మహళ చట్టాలు పటిష్టంగా అమలు చెయలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పి.మంజుల, ఎస్.సుమిత్ర, కె.లక్ష్మీ, బాగ్యలక్ష్మీ, కుమారి, కాంతమ్మ, చిలకమ్మ, దీసరి. శ్రావణి,జన్ని.దేవి, బడ్నాయిన. దేవి మహిళలు పాల్గొన్నారు.

### మాకవరపాలెం తహశీల్దార్‌కు ఘన సన్మానం



అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని పురస్క రించు కొని మంగళవారం మాకవర పాలెం తహశీల్దార్ రాణీఅమ్మాజిని రెవెన్యూ మహిళా ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో మహిళలు ముందంజ

### పరవాడ ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి



పరవాడ (విజయభాను న్యూస్) : మహిళ దినోత్సవ సందర్భంగా పరవాడ డ్వాక్రా ఆఫీస్ నందు మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎపిఎం సాయి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరవాడఎంపిపి పైల వెంకట పద్మ లక్ష్మీ హాజరు అయ్యారు. అనంతరం ఎంపిపి పైల వెంకట పద్మ లక్ష్మీ మహిళా సోదరీమణులతో కలసి కేక్ కట్ చేసి, అనంతరం డ్వాక్రా సభ్యులు సన్మానించి వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది .ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మహిళల స్వావలంబన, సాధికారత కోసం కృషి చేస్తున్న మన ప్రియతమ ముఖ్య మంత్రి వర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళాబంధుగా నిలిచిపోతారని తెలిపారు.

మహిళ కుటుంబంలో,సమాజంలో అన్ని రకాలుగా వివిధ స్థాయిల్లో తన పాత్ర పోషిస్తుంది.గత ప్రభుత్వాల్లో మహిళ అనుకున్న పురోగతి సాధించలేదు అని గుర్తించిన ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మహిళల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. మహిళల రక్షణ, పోషణ కోసం అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం ద్వారానే వారి అభివృద్ధి సాధ్యం అని నమ్మి ఎన్నో సంక్షేమ పథకాలు నడిప ిస్తున్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని ,మహిళా సోదరీమణులకు రాజకీయ రంగంలో ఎన్నో అవకాశాలు వస్తున్నాయని ,ముఖ్యంగా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీలో మహిళలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళలు కు సముచిత స్థానం కల్పిస్తున్నారని అని అన్నారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా వీఒఎ లు, సిసి లు, డ్వాక్రా సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు తథితర్లు పాల్గొన్నారు.

## ఉచిత పిల్లల వైద్య శిబిరం



గొలుగొండ (విజయ భాను న్యూస్) : మండలంలో లింగంపేట గ్రామ పంచాయతీలో సర్పంచ్ సంతోష కుమార్ అధ్వర్యంలో నర్సీపట్నం ఉమానారాయణ పిల్లల ఆసుపత్రి డాక్టర్ పుల్లేటికుర్తి మల్లికార్జునరావుచే పిల్లలు అందరికీ ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. శిబిరానికి హాజరైన 90 మంది చిన్నారులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా ఆర్ఎంపిల సంఘం అధ్యక్షులు బప్పన లక్ష్మణరావు, ఎంపిటిసి గొంతిన మహాలక్ష్మి, నూకాలమ్మ, దేవాలయ పూజారి గోలకొండ త్రిమూర్తులు, ఉపసర్పంచ్ లంక కల్యాణి గ్రామస్థులు పాల్గొన్నారు.

# లింగ సమానత్వం కోసం కృషి చేద్దాం

## - మహిళలను గౌరివించడమే వారికిచ్చే బహుమానం
## - జోన్-3 మహిళా ఉద్యోగులకు ఘనంగా సత్కారించిన కార్పొరేటర్ మూర్తియాదవ్



మద్దిలపాలెం (విజయభాను న్యూస్) : జీవీఎంసీ 22వ వార్డు శివాజీపార్కు రోడ్డులోని సవేరా ఫంక్షన్ హాల్లో మంగళవారం వార్డు కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. జీవీఎంసీ జోన్-3 మహిళా ఉద్యోగులు, 22వ వార్డు సచివాలయాల కార్యదర్శులు, రిసోర్స్ పర్సన్స్(ఆర్ పి) వాలంటీర్లకు ఆడపడుచులుగా భావించి మూర్తియాదవ్ వారిని చీర శారీతో ఘనంగా సత్కరించారు. కేక్ కట్ చేసి మహిళలకు పంచిపెట్టి పండుగ వాతావరణాన్ని తలపించారు. ఈ సందర్భంగా మూర్తియాదవ్ మాట్లాడుతూ 2022 అంతర్జాతీయ మహిళా దినోత్సవం థీమ్ "సుస్థిరమైన రేపటి కోసం ఈ రోజు లింగ సమానత్వత్వం".. సాధించడానికి పురుషులందరూ ఏకతాటిపై నడవాలని పిలుపునిచ్చారు. రేపటి మహిళలు ప్రపంచ వ్యాప్తంగా చోటు చేసుకున్న మార్పుల సందర్భంలో లింగ సమానత్వాన్ని సాధించడానికి 2022 సంవత్సరం కీలకమైనదని చెప్పారు. వేల సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ లింగ సమానత్వం లేదని, దీంతో మహిళలకు స్థిరమైన, సమాన భవిష్యత్తు అందక సమాజంలో ఎన్నో అకృత్యాలు, అవమానాలకు బలవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా మహిళామణులు సృష్టిస్తున్న విజయాలు మహిళల గొప్పతనాన్ని చెప్పకనే చెబుతున్నాయన్నారు. గృహిణిగానే కాకుండా వ్యవసాయం మొదలుకొని దేశ సరిహద్దుల్లో రక్షణ వరకు, అంతరిక్ష ప్రయోగాలలో విజయాలను సాధించే వరకు మహిళలు పోషిస్తున్న పాత్ర గణనీయమైనదన్నారు. అటువంటి మహిళలను గుర్తిస్తూ జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారికి స్ఫూర్తి నివ్వడమే కాకుండా, వారు సాధించాల్సిన విజయాలను, పరిష్కరించాల్సిన సమస్యలను వారికి గుర్తు చేస్తుందని చెప్పడం నిర్వివాదామన్నారు.

జోన్-3 కమిషనర్ శివప్రసాద్ మాట్లాడుతూ మహిళలను ఆకాశంలో సగం అవనిలో సగం అంటారు అటువంటి మహిళా లోకం శక్తికి ప్రతీకగా నిర్వహించే పండుగ, మహిళలంతా సంతోషంగా జరుపుకునే వేడుక, మహిళా సాధికారత దిశగా నడిపించటం కోసం నిర్వహించే సంబరమే అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా అభివర్ణించారు. 1908లో తక్కువ పనిగంటలు, మెరుగైన జీతం, ఓటు వేసే హక్కు కోసం యూఎస్ లోని న్యూ యార్క్ సిటీలో 15 వేల మంది మహిళలు ప్రదర్శన చేశారని తెలిపారు. నాడు మహిళల డిమాండ్లను దృష్టిలో పెట్టుకుని అమెరికాలోని సోషలిస్టు పార్టీ 1909వ సంవత్సరంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించిందని వివరించారు. అయితే 1975వ సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి గుర్తించి ప్రతి ఏటా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహిస్తుందన్నారు. జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ ఏసీపీ రోహిణి మాట్లాడుతూ వివక్షతను రూపు మాపి లింగ సమానత్వం సాధించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జోన్3 టౌన్ ప్లానింగ్ టిపివో నాగలత, 22వ వార్డు ప్రత్యేక అధికారి బాలరాజు, సూపరింటెండెంట్ లక్ష్మి, ఏపీడి పద్మావతి, సీఓ సబలకుమారి, సచివాలయాల కార్యదర్శులు, వాలింటర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా అవార్డులు అందుకున్న జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కణితి అరుణకుమారి, ఉత్తమ వివో శాంతి, వివోఏ శ్రీదేవి లను అభినందిస్తున్న డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్.

# మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

## - మహిళ దినోత్సవ వేడుకలలో జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత



కంచరపాలెం(విజయభాను న్యూస్) : మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని 48వ వార్డులో జరిగిన మహిళ దినోత్సవ వేడుకలలో 48వ వార్డ్ కార్పొరేటర్, జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అన్నారు.ఈ సందర్భంగా వార్డులో బాపూజీనగర్ కళావేదికలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలలో గంకల కవిత అప్పారావు పాల్గొని సచివాలయ మహిళా ఉద్యోగులకు,మహిళా పోలీసులకు,వాలంటీర్లకు,ఆశా వర్కర్లకు శాలువాతో సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.గంకల చేతులమీదుగా కేక్ కట్ చేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వార్డులో మహిళా ఉద్యోగులు అంతా కలిసి కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు ను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ రంగాల్లో అందిస్తున్న సేవల గురించి గుర్తు చేసుకునే రోజే ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని,పురుషులతో పాటు అన్ని రంగాల్లో మహిళలది సమాన పాత్ర ఉంటుంది అని, అభివృద్ధిలో స్త్రీ పాత్ర త్యాగపూరితమైనదన్నారు. మహిళాభ్యుదయానికి కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు.సమాజంలో పురుషుడితో పాటు అన్ని రంగాల్లో మహిళలది సమాన పాత్ర. కుటుంబ అభివృద్ధిలో గృహిణిగా స్త్రీ పాత్ర ఎంతో గొప్పది, త్యాగపూరితమైంది. అన్నీ తానై కుటుంబాన్ని చక్కబెట్టుకుంటూ, మానవ జాతికి మహిళ ఒక వరమని అన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆమె ను అభినందించారు.

# జిల్లా అభివృద్ధిలో ముందంజలో ఉండాలి

సేవలు పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ సంక్షేమ పథకాల వారీగా వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. బియాండ్ ఎస్ఎల్ఏ కు వెళ్లకుండా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు సమీక్షించినట్లైతే క్రమేణా అర్జీలు పెండింగ్ తగ్గుతుందన్నారు. అర్జీలకు ఇచ్చే సమాధానం నాణ్యమైనదై ఉండాలన్నారు. గ్రామ సచివాలయాల పనితీరును మెరుగు పరచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఓటియస్ ను మరింత వేగంగా పూర్తి చేయాలన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారని, గృహ నిర్మాణం వేగంగా పూర్తి అయితే లబ్ధిదారులకు మేలు జరుగుతుందన్నారు. సంబంధిత శాఖల ఇంజనీర్లు సమన్వయంతో పని చేసి జిల్లాను ముందంజలో నిలపాలన్నారు. ప్రణాళిక ప్రకారం మంజూరు చేసిన ప్రతీ గృహం నిర్మాణం ప్రారంభించించి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని హౌసింగ్ పీడీని ఆదేశించారు. నాడు-నేడు కార్యక్రమంలో పాఠశాల భవన నిర్మాణాలు వేగంగా పూర్తిచేయాలన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యత, క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలన్నారు. విద్యాప్రమాణాల విషయంలో రాజీపడరాదన్నారు. రహదారుల పనులు వేగవంతం చేయాలని,

పనులు త్వరగా పూర్తి చేసిననాడే జిల్లాకు మంచి పేరు వస్తుందని తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు మాట్లడుతూ డ్వామా, విద్యా శాఖ, తదితర శాఖలపై మండలాల వారీగా సమీక్షించారు. లక్ష్యాన్ని మించి పనిదినాలు కల్పించాలని డ్వామా పిడిని ఆదేశించారు. 12 నుండి 15 సంవత్సరాల పాఠశాల పిల్లలకు ఈనెలలో వేక్సినేషన్ వేయడం జరుగుతుందని, తగిన ఏర్పాట్లు చేయాలని, సమన్వయం చేసుకోవాలని వైద్యఆరోగ్య శాఖాధికారి, విద్యాశాఖాధికారులను ఆదేశించారు. పంచాయతీ, జల జీవన్ మిషన్ కిందల జరుగుతున్న పనులపై సమీక్షించి ప్రారంభించని పనులపై ఎందుకు ప్రారంభించలేదో తెలుసుకొన్నారు. త్వరగా పనులు ప్రారంభించాలని ఎస్ఇని ఆదేశించారు. గ్రామ సచివాలయ భవనాలు వద్ద కమ్యూనిటీ శానిటరీ భవనాల నిర్మాణాలు ప్రారంభించాలన్నారు. హౌసింగ్ జెసి కల్పన కుమారి మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడుతానన్నారు. ఓటిఎస్ పూర్తయిన లబ్దిదార్లకు డాక్యుమెంట్లు వెంటనే అందజేయాలన్నారు. కాలనీలకు దగ్గరలో ఇసుక డిపోలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలపారు. డ్వామా పిడి సందీప్, ఎపిఎంసిడిఎస్ ఇఇ డి ఎ నాయుడు, డిపిఓ కృష్ణకుమారి, డిఎల్డిఓ పోలినాయుడు, తదితరులు మాట్లాడారు. ఈ సమావేశంలో, జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళ, డిపివో వి.కృష్ణకుమారి, పంచాయితీరాజ్ ఎస్.ఈ. రవీంద్ర, గృహనిర్మాణశాఖ పిడి శ్రీనివాస్, డ్వామా పిడి సందీప్ ఎంపిడిఓ లు, గృహనిర్మాణ, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి ఆర్.డబ్ల్యు.ఎస్. డి.ఇ.లు, ఎ.ఇ.లు, డ్వామా ఎ.పి.ఓ.లు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ వేడుకల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గం మహిళామనులు...



కంచరపాలెం : (విజయభాను న్యూస్) :

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గం మహిళా కార్పొరేటర్లు,మహిళా డైరెక్టర్లు,నామినేటెడ్ పదవులు గల మహిళా నాయకురాల్లు,పలువురు మహిళలు పాల్గొన్నారు.

# బెస్ట్ అంగన్వాడీ టీచర్ గా ప్రమీలారాణి...



కంచరపాలెం : (విజయభాను న్యూస్) :

ఐ.సి.డి.ఎస్ అర్బన్ - 1 , సెక్టర్ - 2 బెస్ట్ అంగన్వాడీ టీచర్ గా కే.ప్రమీలారాణి ఎంపికయ్యారు. ఈ మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మంగళవారం ఎం.వి.పి కాలనీ భద్రం కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన వేడుకల్లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్. సీతా మహాలక్ష్మి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. జీవీఎంసీ 48 వ వార్డు పరిధి బర్మా క్యాంప్ అంగన్వాడి కేంద్రం లో టీచర్ గా విధులు నిర్వహిస్తున్న తన సేవలను గుర్తించి ఐసిడిఎస్ అధికారులు తనకు ప్రశంసా పత్రం అందజేయడం పై ఆనందం వ్యక్తం చేశారు.



ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా రీజనల్ ఆఫీస్, సీఐడీ, విశాఖపట్నం కార్యాలయంలో పని చేస్తున్న మహిళా అధికారులకు, సిబ్బందికి సీఐడీ అధికారులు ఘనంగా సత్కరించి, మహిళలచే కేకును కట్ చేయించి వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సీఐడీ అదనపు ఎస్పీ రవి వర్మ, డీఎస్పి చక్రవర్తి, మహిళలు అన్ని రంగాలలో ఇంకా అద్భుతమైన సేవలు చూపాలని, పైకి ఎదగాలని కొనియాడారు.



అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా చింతపల్లి డిగ్రీ కాలేజీలో తుషార్ డుడి ఐపీఎస్., అదనపు ఎస్పీ చింతపల్లి, ఇన్స్పెక్టర్ శ్రీను, చింతపల్లి సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ డుడరామ్ మహిళలకు శుభాకాంక్షలు తెలియజేసి, మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, విద్య ద్వారా ఉన్నత చదువులు చదివి ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా చింతపల్లి డిగ్రీ కాలేజ్ విద్యార్థులకు ఎస్సే రైటింగ్ పరీక్ష నిర్వహించి బహుమతి ప్రధానం చేసిన అదనపు ఎస్పీ మరియు విద్యార్థులకు క్రీడా పరికరాలు అందజేశారు.

# 14వ వార్డు లో మహిళా దినోత్సవ వేడుకలు....



మద్దిలపాలెం (విజయభాను న్యూస్) :

జీవీఎంసీ 14వ వార్డు లో వార్డ్ కార్పొరేటర్ అనిల్ కుమార్ రాజ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు వార్డు పరిధిలో పలు సచివాలయలలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. పలువురిని మహిళా సిబ్బందికి సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రాజు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని అన్నారు. సమాజంలో ఉన్న అన్ని అవకాశాలను మహిళలు అందిపుచ్చుకొని సాధారణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతున్నారు అని అన్నారు.

ముఖ్యంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్ని రంగాల్లోనూ మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించారని, దిశ చట్టం, దిశ యాప్ ద్వారా మహిళలకు నిరంతరం రక్షణ కవచంలా పనిచేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శులు, ఎ.ఎన్.ఎం లు,ఆశ వర్కర్స్,వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# 'నేడు' రాష్ట్ర ఎస్టీ కమిషన్ విశాఖ ఏజెన్సీలో పర్యటన



అనంతగిరి (విజయభాను న్యూస్) : నేటి ( మార్చి 9) నుంచిరాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డా.కుంభా రవిబాబు మరియు ఎస్టీ కమిషన్ సభ్యులువిశాఖ జిల్లా పర్యటన

మార్చి 9న విశాఖపట్నం నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి 9:30 గంటలకు అనంతగిరి మండలం చిలకలగెడ్డ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను సందర్శిస్తారు. మధ్యాహ్నం 12:30 గంటలకు అనంతగిరి మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షిస్తారు. అక్కడ మధ్యాహ్నం భోజనం అనంతరం 3:00 గంటలకు లిఅరకులోయలి చేరుకుంటారు. లిసాయంత్రం 4:00 గంటల నుంచి 7:00 గంటల వరకు ఎస్టీ కమిషన్ సభ్యులు మరియు పలు గిరిజన, ప్రజా సంఘాలతో సమావేశమవుతారు.లి రాత్రి అరకులోయలో బస చేసి మరుసటి రోజు 10వ తేదీన పాడేరు ప్రాంతంలో పర్యటిస్తారు.(తేదీ: 10/03/2022, గురువారం)లిపాడేరు ఐటిడిఎ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో గిరిజనాభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. సాయంత్రం 5:00 గంటల తర్వాత విశాఖపట్నం వెళతారు.తేదీ: 11/03/2022, శుక్రవారం)

మరుసటి రోజు మధ్యాహ్నం విశాఖపట్నం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ, గిరిజనాభివృద్ధి కార్యక్రమాలపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు.సమీక్ష సమావేశాలకు సమగ్ర నివేదికలతో హాజరు కావాలని ఎస్టీ కమిషన్ కార్యదర్శిలిరవీంద్రబాబు నుంచి జిల్లా కలెక్టర్, ఐటిడిఎ పీవో, జీవీఎంసీ కమిషనర్లకు ఆదేశాలు జారీ అయ్యాయి.

# మహిళలు సామాజికంగా ఆర్థికంగా ముందుకు వెళ్తున్నారు

- మహిళలు పట్ల సమాజం లో మార్పు రావాలి
- పురుషుడు ప్రతి విజయంలో స్త్రీ ఉంటుంది
- సీఎం జగన్ మహిళా పక్షపాతి గా నిరూపించుకున్నారు
- 35 లక్షల మంది మహిళలకు ఇళ్ల పట్టాలు ఇచ్చారు
- రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్





మద్దిలపాలెం (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి సీఎంగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి అన్ని రంగాల్లో మహిళలు ముందుకు వెళుతున్నారని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విశాఖ పట్నం వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర కార్యాలయంలో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సాంస్కృతిక శాఖ మాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా మంత్రి అవంతి, బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ సుధాకర్, మిలీనియం శ్రీధర్ రెడ్డి మహిళల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం పలువురు మహిళలను సన్మానం చేసిన మంత్రి అవంతి చేతుల మీదుగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళల పట్ల సంపూర్ణ విశ్వాసంతో మార్పు రావాలని తెలియజేశారు. పురుషుడు సాధించిన ప్రతీ ఈ విజయంలోను స్త్రీ పాత్ర ఉంటుందని మన పురాణాల కాలం నుండి పేర్కొన్నారని తెలియజేశారు. మహిళలకు అన్ని రంగాల్లో గుర్తింపు నిచ్చిన సీఎం జగన్మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి గా గుర్తింపు పొందారని తెలియజేశారు. ఈ రాష్ట్రంలో సుమారు 35 లక్షల మంది మహిళలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి కె చెందుతోందని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక ఎబ్బై శాతం పైగా పదవులు ఇచ్చిన సీఎం జగన్మోహన్ రెడ్డి.అమ్మ వడి పథకం దేశంలో ఆదర్శ వంతమైన పథకంగా నిలుస్తోందన్నారు.రాష్ట్ర ఆదాయం తగ్గినా ఇచ్చిన హామీలు విడిచిపెట్టకుండా నెరవేస్తున్నారు.అగ్ర వర్ణ పేదలకు కూడా మేలు చేస్తున్నారు సీఎం జగన్మోహన్ రెడ్డి ని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు



అధ్యక్షులు చింతకాయల అనిత, విశాఖ పార్లమెంటరీ జిల్లా ఐటీ విభాగం అధ్యక్షులు మిలీనియం శ్రీధర్ రెడ్డి, నగర కమిటీ లో ఉన్నటువంటి మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## మహిళలను ఎల్లవేళలా గౌరవించాలి

*- నిబద్ధతకు మహిళలు ప్రతిరూపాలు*



ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) :
మహిళలను ఎల్లవేళలా గౌరవించడం, వారి సామర్థ్యాలను గుర్తించి ప్రోత్సహించడం ఎంతో అవసరమని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ డాక్టర్ దుర్గాబాయి దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల హక్కులు మానవ హక్కులలో భాగమేనన్నారు. నేడు జ్ఞానానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించడం జరుగుతోం దన్నారు. నేడు విశ్వవిద్యాలయంలో చదివే విద్యార్థుల్లో సగానికిపైగా విద్యార్థినులే ఉండటం జరుగుతోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి మహిళా సాధికారతను కార్యరూపంలో చూపడం జరుగుతోందన్నారు. మానవ జీవితం అనునిత్యం మహిళలతో ముడిపడి ఉందనే విషయం ప్రతీ వ్యక్తి గుర్తించాలని తెలిపారు.

రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ మహిళల హక్కుల పరిరక్షణ, శాంతి స్థాపనకు లింగ సమానత్వం ఎంతో దోహదపడుతుందన్నారు. క్రీడలు నుంచి అంతరిక్షం వరకు అన్ని రంగాలలో మహిళలు రాణిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం 50 శాతం మహిళా రిజర్వేషన్, దిశ చట్టం కల్పించి అభివృద్ధికి బాటలు వేస్తోందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ మాట్లాడుతూ మహిళల విజయాలను స్వాగతించాలని సూచించారు. లింగస మానత్వం కలిగిన సమాజాన్ని నిర్మించాలని సూచించారు. మహిళల ప్రగతికి అవధులు లేవన్నారు.

పాలక మండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ, డాక్టర్ క్రిష్ణమంజరి పవార్, ప్రిన్సిపాల్స్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్, ఎస్.కె భట్టి, వి.విజయలక్ష్మి, కేంద్రం సంచాలకులు పి.ఉష, కంప్యూటర్ సెంటర్ సంచాలకులు ఆచార్య కె.రమాసుధ తదితరులు ప్రసంగించారు. అనంతరం మహిళలను వర్సిటీ తరపున వీసీ సత్కరించారు.

## గీతంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : అంతర్జాతీయ మహిళాదినోత్సవ సందర్భంగా గీతం ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం తేది:8-03-2022న గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో పలు కార్యక్రమాలను నిర్వహించారు. మహిళా స్వయం శక్తి సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటైన హస్త కళా ప్రదర్శనను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ ముఖ్య అతిధిగా హజరై రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్‌తో కలసి ప్రారంభించారు. మహిళలు నేడు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని ముఖ్యంగా పారిశ్రామిక వేత్తలుగా ఎదుగుతూ మరికొందరికి ఉపాది కల్పిస్తున్నారని అభినందించారు. ఈ సంర్భంగా ఏర్పాటైన సదస్సులో విశాఖ పట్నం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ వై.హేమ మాట్లాడుతూ గృహిణిగా, పారిశ్రామిక వేత్తగా, శాస్త్రవేత్తగా, అధ్యాపకురాలుగా మహిళలు బహుముఖ ప్రజ్ఞను కనబరుస్తున్నారని పేర్కొన్నారు. కోవిడ్-19 సమయంలో తీవ్ర వత్తిడులను తట్టుకుని కుటుంబాన్ని కాపాడటంలో ప్రశంస నీయ పాత్ర పోషించారని తెలిపారు. అమెరికాలోని ప్రవాస భారతీయ శాస్త్రవేత్త డాక్టర్ వి.శాంతి మాట్లాడుతూ తనపై తన మాతృమూర్తి ప్రభావం ఎంతగానో ఉందని, జీవితంలో ప్రతి దశలోను అమె వెన్నంటి ప్రోత్సహించారని తెలిపారు. బయోమెడికల్ ఇంజనీరింగ్‌లో తాను చేస్తున్న పరిశోధనలను వివరంచారు.

కార్యక్రమంలో గీతం ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ చల్లా సురేఖ, గీతం స్కూల్ ఆఫ్ లా డీన్ ప్రొఫెసర్ వి.అనితారావు, గీతం ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ సభ్యులు డాక్టర్ సౌదామిని, కె.లక్ష్మి, డాక్టర్ సి.హెచ్.స్వాతి, డాక్టర్ కె.శ్రీదేవి, ఎస్.ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు. మహిళా దినోత్సవ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్ ) ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించినట్లు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్ తెలిపారు.

## కలెక్టరేట్ మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్







విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహిళా దినోత్సవ సందర్భంగా రెవెన్యూ శాఖ మహిళా అధికారులు, ఉద్యోగినులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.మల్లికార్జున శుభాకాంక్షలు తెలియజేసారు. మంగళవారం రెవెన్యూ శాఖ మహిళా ఉద్యోగులు ఆయనను ఛాంబర్ లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసారు. ఈ సందర్భంగా కలెక్టరు మహిళల గొప్పతనాన్ని గుర్తుచేస్తూ వారందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. మహిళా దినోత్సవం సందర్భంగా సోమవారం జరిగిన వివిధ క్రీడల పోటీల్లో గెలపొందిన మహిళలకు ఆయన జ్ఞాపికలు అందజేసారు. అంతకుముందు సింహాచలం దేవస్థానం కార్యనిర్వహణ అధికారి సూర్యకళ వచ్చే నెలలో జరగబోయే చందనోత్సవ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ వారికి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్లు వేణు గోపాల్ రెడ్డి, పి.అరుణ్ బాబు, డీఆర్వో శ్రీనివాస మూర్తి, ఆర్డీవో కె.పెంచల కిషోర్, తహసీల్దారులు, సెక్షన్ సూపరింటెండింట్లు, సిబ్బంది పాల్గొన్నారు.





VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com